శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౬. { ఈశ్వరనామసంవత్సరము. మార్గశిరపుష్యమాసములు. } సంచిక ౫.

మనవి.

మహాశయులార !

మీ యభిమానమున నిట్లు పరిషత్పత్రిక యవిచ్ఛిన్నముగా నడచుచున్నది. ఎప్పటి యభిమానము నిక ముందును గనఁబఱుపఁ వేఁడుచున్నారము. లోకమున భాష యతివ్యాప్తిని గాంచుచున్న సంగతి యొకరి కొకరిపుడు చెప్పనక్కఱలేదు. భాషాభిమానులు పండితులు కవులు పలువురు బైలువెడలి పేర్వెలసి యనేకవిధముల నాంధ్రమును వృద్ధి చేయుచున్నారు, గాని, యీవృద్ధి దృఢతనొందునా? "పొడవెదుగుఁ బడుటకై" యన్నట్లు గాదుగద! అట్లు శంకించుటకు మాకనేక కారణములు కనఁబడుచున్నవి. కొందఱ కవి యట్లు కనఁబడవు. దృఢత భాషకు వాటిల్లఁ జేయవలయు నన్నఁ బూర్వపద్ధతియే మంచిది. పూర్వపద్ధతి యంధపద్ధతి యని కొందఱనుచున్నారు. అది ముందుదృష్టి లేక యనుమాట. ఇప్పటిరచనలే యంధపరంపరలోనివని మానమ్మకము. ఒక్క నియమము నొక్క మార్గమును లేనిపద్ధతులను బ్రతిపండితుఁడు నాదరించుట శోచ్యము. వారికిఁ దోఁచు యుక్తులు వారు చెప్పవచ్చును, గాని భాషకు దార్ఢ్యము కలుగవలయునన్నఁ బూర్వపద్ధతియే మంచిది. నవీనపద్ధతి యంత మంచిది గాదు. తేలిక పనులు చేయుట తేలికగుణములవారి కిష్టము. శ్రమనకి

యభ్యసించిన విద్యకును సశ్రమంబుగ సంపాదించిన విద్యకును భేదము లేదా! నియమరహితమున కొక్క మార్గ మని చెప్ప వలను లేదు. నియమసహిత మెన్ని తావులనొక్కవిధమున నేయుండును. సర్వజనవిదితమగు భాష కావలయు ననినఁ బూర్వగ్రంథములనే చదువవలయును. ఇప్పుడిపుడు తొల్లింటి గ్రంథములనుఁ జాలమంది యాదరింపకున్నారు. కారణము తొల్లింటివలె గ్రంథములు సులభ సాధ్యములు కాకపోవుట చేతనా? సులభసాధ్యములగు గ్రంథములలోఁ దప్పులు మెండుగా నున్నవని మన వారెఱుఁగకపోరు. ఎక్కువవెలలు పెట్టి వర్తకులు ధనార్జనము చేయఁ జూచుట దూరాలోచనము లేకయే. మున్ను ౧ రూపాయకువచ్చు భాగవత మిప్పుడు ౭ రూపాయ లైనదన్న మాట వాస్తవమే. తప్పులున్నను సవరించుకొనఁ గలవా రిప్పుడు లేరు కావున శుద్ధప్రతులను బ్రకటించుట యవసరమే. ఇట్టి వెన్నియో యోజించి మేము పరిషత్తులోఁ బ్రకటించు గ్రంథముల కన్నిటికిఁ దక్కువమూల్యములను నిర్ణయించి యున్నారము. సాధ్యమైనంతవఱకుఁ బరిశుద్ధముగా నుండఁజూచుచున్నారము. ఇట్టి రెండులాభములుగల మా గ్రంథములు విస్తారవ్యాప్తిలోనికిఁ దెచ్చుటకుఁ బరిషత్సభ్యులాలోచించి 1938సంవత్సరాది మొదలు బహుధాన్యసంవత్సరసంవత్సరాదివఱకుఁ బ్రతిపుస్తకమును సగము వెలకే యిచ్చుటకుఁ దీర్మానించినారు. కావునఁ బరిషత్తుమీఁదను నిక్కమైన మాతృభాషమీఁదను నభిమానముగలవారు మా యుద్యమమునకుఁ దోడ్పడుదురుగాకయని కోరుచున్నారము. దీనికై ముఖ్యమగు నొక పుస్తకములపట్టికను బ్రకటించియున్నారము. దానిని జిత్తగింపఁ గోరుచున్నారము. చందాదారులును దమతమ మిత్రుల కీ విషయమును దెలియఁజేసి పరిషత్తునకు సాయపడుదురుగాక.

విన్నపము.

— జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు-కడప. —

మహాశయులారా!

ఈశ్వరవత్సరము ఆశ్వయుజకార్తికమాసములలో ౨౩ సంపుటము ౪ వ సంచికగాఁ బ్రకటితం బయిన పరిషత్పత్రికలో శ్రీ కొత్తపల్లి సూర్యరావుగారు వ్రాతలనుగుఱించి పునఃప్రార్థన మను శీర్షికయందు సంశయములని యీక్రింద వివరింపఁబడిన వానిని సూచించియున్నారు. నేను వ్రాయు విషయము నధికప్రసంగముగా భావింపక యిదియు నొకవిధమగు నభిప్రాయముగాఁ బరికింతు రనియు, నిందలి సత్యాసత్యములను గూర్చి విజ్ఞులు నిర్ణయింతు రనియుఁ దలంచుచున్నాఁడను.

1. 'తుమికీ భాయిల భాయిరే ములికి యంకు త్రింటికిం బోవునర్'- ఈపద్య మెల్లవారును నెఱింగినయదియే.

ఇది "ముండా" భాషయుఁ "బుళింద" భాషయుఁగాదు. ఉర్దూభాషయే. తుమికీ-అనునది'తుమకూ' యని యుండవలయు-'మీకు' అనియర్థము.

'భాయిల భాయిరే' అనునది భాయిరె భాయిరే యని యుండవలయు-ఓసోదరులారా యని భావము. ములికి-అనఁగా-దేశము-రూపాంతరము-మ్లుల్కి-శత్రువులగు యవనులు (మహమ్మదీయులు) చచ్చిస్వర్గమునకుఁ బోవుచు 'ఓసోదరులారా! ఓసోదరులారా! మీకుదేశము-(మీకేదేశము)-అని వెలిచి చెప్పుచుండుటఁ గననగు-అచ్చటికిని వెన్నంటుదురేమో యని సంశయించి 'దేశము మీకే సోదరులారా!' యని కేకలను బెట్టుచు వెళ్లుచున్నా రనుభావము కన్పట్టుచున్నది. వైరిఘాటి యత్యద్భుతము-

భాయిలె భాయిరే యనునది-క్రమక్రమముగ వ్రాఁతలోనిమార్పుగా నుండనోపు. నోటికొక్కమాట వ్రాఁటికొక్కపాట యన్నట్లుగ నానోటి నుండి యానోటికి నిట్లుమార్పులుగలుగుకొలఁది నిట్టిపదములు మార్పు

చెందుట సహజముకాఁబట్టి తుముకూ (తుముకీ) (తుమ్కూ) బాయిల బాయిరే (భాయిరె భాయిరే) ముఁలికి (ముల్కీ) యను మార్పుగా భావింతును. అన్యదేశ్యములు కావున నిట్టిమార్పు సహజమే-విమర్శకుల కెట్లు తోఁచునో? నేను గోండలి ముసల్మానుపండితుల నడిగితి. వారును నా కిట్లే యర్థము తెల్పినారు.

2. "ఒడయ చిత్తేశ రోనడలింగమూర్తి" ఇందలి చిత్తేశపదమునకు నర్థము సందియము.

ఇట్లే 'దేవచిత్తేశ' యనునదియు-

'నాచిత్తేశుఁడౌఁగాక నిర్జితులై పోదురుగాక' వంటి దిదికాదు' అనిరి.

'నాచిత్తేశుఁడౌఁగాక' యనుటలోఁ బ్రాణేశుఁడను భావము. అనఁగా భర్తయనునర్థము స్ఫుటముగఁ గనఁబడుచున్నది. అట్టియర్థము పైపదములలోఁ గనఁబడదని యూహయై యుండనోపు.

కన్నడదేశమునందును, మధ్వసాంప్రదాయమునందును, 'ప్రాణేశ' అనునది దేవునకును నుపయోగింతురు. ఇట్లే యిందును, ఒడయ=ప్రభూ, చిత్తేశ=ప్రాణమునకు నధిపతీ! ఓనడలింగమూర్తి=నడచునట్టి లింగాకారము గలవాఁడా; ఓశంకరా! యనుట- చిత్తేశుఁడు=భర్త (పెనిమిటి) మాత్రమే కాఁడు- ప్రాణమునకు నాథుఁడు, అను భావము-

జీవో దేవస్సనాతనః- అనుమాట యుండఁగా మాధ్వులలో 'ప్రాణేశాచార్యులు, ప్రాణేశరావులు- పెక్కురు గలరు- చంద్రభానుచరిత్రము మాధ్వసంప్రదాయములుగల మాధ్వకవికృతము.

శ్రీకాళహస్తిమాహాత్మ్యమునందును కర్ణాటకసంప్రదాయపదములు దొరలినవి. చిత్తేశుఁడనఁగా చేతస్సున కధిపతి యనుట-శైవపరమున నర్థముఁ జెప్పుట యుక్తమని తోఁచుచున్నది.

బళ్లారిప్రాంతములకు వచ్చి చూచిన స్పష్టము కాఁగలదు. దేవాలయమునఁ బ్రాణేశా యని ప్రార్థించుట చూడవచ్చును.

3. నిశ్శంక కొమ్మయ శివలీలావిలాసములోని,

'చ. తొలఁగక తాకసుండు శివదో శివదో (శివదో) యటంచుఁ జం
చలమతిఁ గూయఁగా నతఁ డశంకరలింగ నిషక్తహస్తముల్

బలువిడి విప్పి దండి నిజపాశములం బెడకేలుగాఁగ న
చ్చలముగఁ గట్టి వెల్వలికిఁ జక్కగ నీడిచి తెచ్చె.'

ఇందు "శివదో" యనఁగా నేమి. ప్రార్థనమునం దిట్టి రూపమున్నదా; ఏదేశములోనైన నిట్టి వాడుక కలదా, యతులు ప్రాసములు దిద్దుదురా !" ఇది సందియము. నాయూహ:—ఇది ప్రార్థనముకాదు. దో- ఇదో అనుట- ఇందలి సందర్భము—యముఁడు మార్కండేయుని బట్టుకొనిపోవుటకు వచ్చుట. మార్కండేయుఁడు శివాలయంబున శివలింగమును బట్టుకొని కూర్చుండియుండును. అతిభయంకరుం డయి యముఁడాతాపసుని నెదుర్కొనఁగాఁ దాపసుఁ డనన్యశరణుండై శంకరునిం గూర్చి శివ ! దో, శివ ! దో యని యార్తమున దిక్కు తెలియక (చంచలమతి) పల్కఁగా యముఁడు శివలింగమునం దుంపఁబడిన కరములను బలవంతమున విప్పి తన పాశములచేఁ బెడకేలు (వెక్కలు విఱిచి) కట్టి వెల్వలికి నీడిచి తెచ్చె- అని యర్థము. దో, అనునది (ఇదిగో) ఇది+ఓ=ఇదో- అని శత్రువును, ప్రాణసంహరణ ప్రయత్నమునందు యమునిఁ జూపుట-

దో- యనునది తెల్గుదేశము (దత్తమండలముల) లో మిక్కిలి యలవాటుగ నుండుమాట-

ఇదో యనుటకు దో యనుట సహజము. (Behold) వచ్చె శివదో (ఇదో) ఇంక గతియేమి యని చూపుచుఁ బల్కినపల్కుగా నెంచుట లగ్గు. దీన యతిభంగము కలుగఁబోదు. అర్థమునకు హాని రాదు. Brown's Dictionary బ్రౌన్యనిఘంటువున- దో- ఇదో యనుటకు రూపాంతరము- అని వ్రాయఁబడియున్నది. ఇంతకంటె నాకుఁ దోఁచు నభిప్రాయము లేదు. ఇది సరిగానుండు నని తలంతురుగాక !

4. 'కర్తార' శబ్దమును గుఱించి-

కర్తారశబ్దము యయాతిచరిత్ర ననుసరించి యర్థము-హుమాయి యాపుడమిఱేఁడు కులదైవముగా భావింపనగును. మఱికపర్యాయము దీనిని గుఱించి తెలుపఁబ్రయత్నింతును.

కర్తార్ శబ్దమునకు హిందీ, పారశీకనిఘంటువులలో భగవంతుఁడను నర్థమీయఁబడినది. ప. సం.

రోలంబాష్టకప్రశంస.

వైద్యరాజ దంటు సుబ్బావధానిగారు- చెన్నపురి.

షడ్భాషాకోవిదుఁడై సకలకలాప్రవీణుఁడై పండితరాజబిరుదము తో భూమండలమునఁ బ్రసిద్ధిఁగాంచిన జగన్నాథకవీంద్రునిచే గీర్వాణ వాణిని రచింపఁబడిన భామినీవిలాస మను రసాలమున కంటుగట్టఁబడిన శ్రీదంటు సుబ్బావధానిగారి యాంధ్రభామినీవిలాసమును, కవితిలక కాం చనపల్లి కనకాంబగారి యింటఁ గవిముఖమున వింటిఁ గంటి నానంద పరవశతను.

నాదఫలకపరివర్తనమున (గ్రామోఫోనుప్లేటు) గాయకశిఖామణి వాణి గోచరమగునట్లు అవధానిగారి యనువాదమునఁ బండితరాజవాణీ ధ్వని విదిత మగుచున్నది. అనువాద మన నిట్లన్యూనాతిరిక్తమై సొంపు గా నుండవలయును గాని కవిహృదయమును గంగపా ల్సేయునదిగా నుండరాదు.

అంతఁ గొంతవడి కవధానిగారు, అన్యాపదేశసుందరము లగు కొన్నిసంస్కృతశ్లోకముల మనోహరముగాఁ బఠింప నే వానిం బండితరాజ విరచితములనుగా నెంచి "పండితరాజశ్లోకములు వేమనపద్యములవలె వేనవేలుగాఁ జూపట్టుచున్నవంటి. అది విని కనకాంబగారు మందహాస ముతో "ఈశ్లోకములు వైద్యరాజకృతములు కాని పండితరాజనిర్మితము లు కా వనిరి. ఆపైని వైద్యరాజుగారు రోలంబాపదేశముతో భక్తవరుని జీవితము నుపదేశించుచుఁ దాము విరచించిన రోలంబాష్టకము శ్రోత్ర పేయముగా గానమొనర్చిరి.

దాని నాకర్ణించి యాకటికికలి నాఁటఁ గూడ నిటులు నీటుగా సం స్కృతమున ననర్గళకవితాధారను బ్రసరింపఁజేయుప్రముఖులగు నాంధ్రకవి సోదరులు విరాజిల్లుచున్నందులకు సంతస మంది, "ఏకః స్వాదు న భుంజీత" అను న్యాయముచే శ్రీవైద్యరాజ సుబ్బావధానిగారిచే నిర్మితమైన రోలం

బాష్టకరసాయనమాధుర్యమును పాఠకమహాశయులకు రుచిచూపుతలం పుతో నీపత్రికారజతపాత్రమున దానిఁ బొందుపఱచితిని.

శ్లో॥ హృద్యం పండితరాజపద్యలహరీసారం బుధామోదదం
ఆనీతం కవినా మనోహరగిరా దంటూపాఖ్యవంశేందునా
ఆన్ధ్రాణాం ప్రముదే సుధారససమం గాంభీర్యభావోజ్జ్వలం
వైద్యేన్ద్రేణ సుభావధానివిదుషా సాహిత్యరాశ్మాలినా॥

శ్లో॥ శ్రూయంతా న్ను కవే స్సుభావలలితా రోలంబసంబోధకాః
శ్లోకా స్సాంస్కృతికా స్సుమోపమగుణా స్సుబ్బావధానే రిమే
యో వాచాసమతాం సుధీ రనుగత స్సాహిత్యసృష్టా స్స్వయం
వేగీదేశభవేనపండితవరే ణాన్ధ్రేషు భోః పండితాః॥

ఇట్లు విబుధవిధేయుఁడు,
కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి.

—రోలంబాష్టకమ్—

వైద్యరాజ దంటు సుబ్బావధానిభి ర్విరచితమ్.

శ్లో॥ శ్రీవాణీచరణారవిందమధుప శ్చేతోహరాం ఝుంకృతిం
కీటానాం నికటే కరోతి వితరన్ తాదాత్మ్య మీశేచ్ఛయా
తామ్రాక్షా ననునాదయన్ శ్రుతిహితం తామ్రామ్రశాఖాస్థితాన్
కేళీలోలవిఘూర్ణబాలకగణాన్ నిద్రాపయన్ లీలయా॥

శ్లో॥ ఓంకారాభ మశేషమంత్రఫలదం బుద్ధేః ప్రబోధం పరం
ఝుంకారం బుధసమ్మతం శ్రుతిహితం యచ్చిత్తవృత్తే ర్లయమ్
కామం సంసృతిదుఃఖభారశమనం కల్యాణసంవర్ధనం
శ్రీవాణీచరణారవిందమధుపో గాయ త్యజస్రం ముదా॥

శ్లో॥ ఫుల్లాంభోజమరందబిందురశనం హంసై స్సహాలాపనం
తీర్థానాం నికటే సదానివసనం సూర్యాబ్జసంసేవనమ్

నాదోపాసన మన్వహం విహరణం కోకైశ్చకోరైస్సహ
భోరోలంబ తి వాఖిలం శుభకరం ధన్య స్త్వదన్యోస్తి కః॥

శ్లో॥ అభ్యస్తాఖిలవేదశాస్త్రనిచయాః ఆజన్మశుద్ధా ద్విజాః
నిత్యోపాసితసత్యశౌచకరుణా నిర్లిప్తచిత్తాస్తు యే
త్వద్వృత్తే రనువర్తనేన మునయో జీవంతి తే నిర్భయాః
భోరోలంబకదంబ నత్స్వవివరైర్న్యాస్య స్త్వదన్యోస్తి కః॥

శ్లో॥ వంకే జన్మ సుధాంశువైర మనిశం మధ్యే జడానాం స్థితిః
ఇత్థంభూతకుశేశయేఽమృతసమం గూఢం విలీనం రసమ్
భోరోలంబ వివేక్తు మస్తి కిమహో లోకే పటు స్త్వాం వినా
నీరక్షీరవివేచనం కి మధికం హంసస్య పుణ్యై ర్యశః॥

శ్లో॥ లక్ష్మీమందిరనిత్యవాసరసిక స్త్వత్తోస్తి కిం భాగ్యవాన్
సారాసారవివేచనేతి కుశల స్త్వత్తోస్తి కిం తాత్త్వికః
ఆనందామృతనిత్యపానరసిక స్త్వత్తోస్తి కిం యోగిరాట్
భోరోలంబ తవావలంబన మహో నూనం భవే త్తారకమ్॥

శ్లో. దూరం ముంచసి చంపకం తు విరసం భోగం వినా వాసనాం
దూరం ముంచసి కేతకీం సరజసం స్నేహం వినా బాంధవమ్
దూరం ముంచసి కింశుకం కిమరుణం రాగం వినా రంజనం
భోరోలంబ భవద్వివేకగరిమా త్వాలంబనం యోగినామ్॥

శ్లో. కామస్యాపి భవత్కృపావిరహితం కామం భవే త్కార్ముకం
దుష్యంతోపి భవత్కృపావిరహితః కిం ప్రాప్నుయా ద్వల్లభామ్
ఆచార్యోపి తవోపమా విరహిత స్త్వత్వం కథం నిర్దిశేత్
భోరోలంబ తవావలంబనవిధౌ సర్వేపి బద్ధాదరాః"

అమరసింహుఁడు–నామలిఙ్గానుశాసనము

ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులుగారు, యం. ఏ., కాకినాడ.

— అమరసింహప్రశంస. —

ప్రభాకరునిశిష్యుఁడును, క్రీ. 750 కి నించుక తరువాత జీవించిన వాఁడును, మీమాంసాగ్రంథనిర్మాతయు నగు శాలికానాథమిశ్రుఁ డమరసింహుని బ్రశంసించుచు రచించిన యీశ్లోకము శ్రీధరదాసుని 'సదుక్తికర్ణామృతము' (V-28-2; 296 పు.) న లభించుచున్నది.

1. శ్లో. 'ప్రయోగవ్యుత్పత్తౌ ప్రతిపదవిశేషార్థకథనే
ప్రసత్తౌ గామ్భీర్యే రసవతి చ కావ్యార్థఘటనే
అగమ్యాయా మన్యై ర్దిశి పరిణతే రర్థవచసో
ర్మతం చే దస్మాకం కవి రమరసింహో విజయతే'.

2. శ్లో. 'కవి రమరః కవి రచలః కవి రభినన్ద శ్చ కాలిదాస శ్చ
అన్యే కవయః కపయ శ్చాపలమాత్రం పరం దధతి'.

— జల్హణుని "సూక్తిముక్తావళి."

3. శ్లో. 'కవి రమరః కవిరమరు, కవి ర్హ్రీ చోరో మయూర శ్చ'.

4. శ్లో. 'వాల్మీకే రజని ప్రకాశితగుణా వ్యాసేన లీలావతీ
వైదర్భీకవితా స్వయం వృతవతీ శ్రీకాళిదాసం వరమ్
యాసూతామరసింహ-మాఘ-ధనికాన్ సేయం జరా నీరసా
శూన్యాలఙ్కరణా లసన్మృదుపదా కం వా జనం నాశ్రితా'.

పండిత మాడభూషి. కృష్ణమాచార్యులవారు సంస్కృతవాఙ్మయ చరిత్రమున నిట్లువ్రాయుచున్నారు (1906 సం.): క్రీ.శ.ద్వితీయశతాబ్దిలో నీయమరకోశము చైనాభాషలోని కనువదింపఁబడుటచే నమరసింహుని కృతి క్రీ. శ. ప్రథమశతాబ్దికంటె నవీనము కాఁజాలదు. లాటిన్ భాషలో డెనేరియస్ (Denarious) అనుపదమే "దీనార" అని యమరములోఁ గల దని 'ప్రిన్సెప్' (Princep) పండితులు వ్రాసియున్నా రని వేబర్

(Prof. Weber) పండితులు వ్రాయుచున్నారు. క్రీ. శ. 5-6 శతాబ్దములలో జావాద్వీపమునకు వలసపోయిన హైందవులచే "తంత్ర" పదము గ్రంథపర్యాయముగా వాడఁబడుచుండెను. అందువలన నీతంత్రపదమును గ్రంథవాచకముగా వాడిన యమరుఁడు 5-6 శతాబ్దములప్రాంతమువాఁడు కావచ్చునని వేబరుపండితుల యభిప్రాయము.

శ్లో. 'ధన్వన్తరి క్షపణ కామరసింహ శఙ్కు
వేతాళభట్ట ఘటకర్పర కాళిదాసాః
ఖ్యాతో వరాహమిహిరో నృపతేః సభాయామ్
రత్నాని వై వరరుచి ర్నవ విక్రమస్య'.

అనుశ్లోక మర్వాచీనుఁ డగునో కానొక కాళిదాసకవి రచించిన 'జ్యోతిర్విదాభరణము' నఁ గలదు. విక్రమనృపతిసభ నలంకరించినట్లు చెప్పఁబడిన యీనవరత్నములు భిన్నకాలికము లైనట్లు దేశచరిత్రమును బట్టియు, వాఙ్మయచరిత్రలను బట్టియు, బలవత్తరము లగు ప్రమాణాంతరములను బట్టియుఁ దెలియుచున్నది. అమరసింహుఁడు క్రీ. 414-642 నడుమ జీవించియుండు ననియు, వరాహమిహిరుఁడు క్రీ. 587 లో స్వర్గస్థుఁడయ్యె ననియు మోరేశ్వర రామచంద్ర కాళేపండితుఁడు 'విక్రమోర్వశీయ' పీఠికలో వ్రాసియున్నాఁడు. (21.పు.) ధన్వంతరి అమరసింహునికంటె నించుక వృద్ధుఁడో పూర్వుఁడో కావచ్చును.

'గాయత్రీ బాలతనయః ఖదిరో దన్తధావనః'. (అమర.II కాం.౪ వర్గ. 49 శ్లో.)

అను శ్లోకమునకు 'అమరకోశోద్ఘాటనము' న క్షీరస్వామి— 'బాలపత్త్ర' పదమును చంద్రచెట్టునకుఁబర్యాయపదముగాఁజెప్ప, నమరసింహుఁడు స్థూలదృష్టితో దానిని 'బాలపుత్ర' పద మని భ్రమపడి, 'పుత్త్ర'కు 'తనయ' అని-'బాలతనయ'శబ్దమును ఖదిరమునకుఁ బర్యాయముగా వ్రాయుట ప్రమాదము- అని వ్రాసియున్నాఁడు.

'బాలపత్త్రో యవాసః ఖదిర శ్చేతి దన్త్యశ్లేషు ధన్వంతరిపాఠ మదృష్ట్వా బాలపుత్త్రభ్రాన్త్యా గ్రన్థకృత్ బాలతనయ మాహ'-క్షీరస్వామి.

అమరుఁడు పాణినిమతానుయాయి. నృపసభ మిత్యాది సభాంత పదములను శువ్రచు-'శాలార్థాపి పరా రాజా మనుష్యార్థాదరాజకాత్'-అను నెడ'సభా రాజా మనుష్యపూర్వా' (II. iv. 23.)అను పాణినిసూత్రమునే ప్రమాణముగాఁ గొనెను, గాని యింతకంటెసరళమును సరసమును నగు 'ఈశ్వరార్థా దరాజ్ఞస్సభా'అను చంద్రగోమి 'చాంద్ర వ్యాకరణసూత్రము' ననుసరింపఁడయ్యె. అమరుఁడును చంద్రగోమియు బౌద్ధులే. అను వలన 'చాంద్రవ్యాకరణ' మమరునకంటెఁబ్రాక్కాలికమే యగుచోఁ దప్పక యీతఁడు చంద్రగోమికృతినే ప్రమాణీకరించుకొని యుండును.

'ఆఖ్యము, అమ్నయము'- అను రెండురూపముల నమరుఁడొసఁగుట యెఱిఁగియే 'ఆఖ్యంవా' అను సూత్రమును, అమరుఁడు 'మంద' శబ్దము నాలస్యవాచకముగాఁ జూప 'మది=జాడ్యే' అనుధాతువును చంద్రగోమి కల్పించె ననియు క్షీరస్వామి వ్రాసియున్నాఁడు.

['అత ఏవ ఆఖ్యం వేతి చాన్ద్రంసూత్రమ్. అత ఏవ మది=జాడ్య ఇతి చాంద్రో ధాతుః']
చంద్రగోమి క్రీ. 480 ప్రాంతముల జీవించియుండుటచే నంతకుఁ బూర్వుఁడగు నమరసింహుఁడు క్రీ. 4 వ శతాబ్దిలో జీవించియుండు నని నిర్ణయింపఁ దగును.† అమరసింహుఁడు కవియే కాక శాబ్దికుఁడుగాఁ గూడఁ బరిగణింపఁ బడియున్నాఁడు. వోపదేవుఁడు 'కవికల్పద్రుమము' నందలి

శ్లో. 'ఇన్ద్రశ్చన్ద్రః కాశకృత్స్నాపిశలీ శాకటాయనః
పాణిన్యమరజైనేన్ద్రా జయ న్త్యష్టాదిశాబ్దికాః'.

అను శ్లోకమున అష్టశాబ్దికులలో నమరునిగూడఁ జేర్చియున్నాఁడు. ఈతఁడు వ్యాకరణమును రచించినట్లు ప్రమాణాంతర మేమియును లభించుటలేదు. నామలింగానుశాసనమును బట్టియే యీతఁడు వైయా

† చూ. శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు: 'సంస్కృతవాఙ్మయచరిత్ర'-ద్వితీయసంపుటము, 396-398 పు.

కరణులలోఁ జేర్పఁబడియుండును.†

క్రీస్తుశకము 700 ప్రాంతమున జినేంద్రబుద్ధిచే రచియింపఁబడిన న్యాసమునందు అమరసింహుఁడు గాని యతనికృతి గాని పేర్కొనఁబడలేదు. భారతవర్షమున బౌద్ధమతక్షీణతను బట్టి చూచినచో నీతఁడు క్రీ. శ. 8 వ శతాబ్దికిఁ బిమ్మట విలసిల్లియుండె ననుట యసంభవము. ఈతఁడు క్రీ. శ. 6 వ శతాబ్దిలో నుండెననుట కీతఁడు విక్రమార్కుని సభ నలంకరించె ననుటకుఁ బ్రమాణాంతరము మృగ్యము.

అని ఆచార్య ఏ. బి. కీత్ 'సంస్కృతవాఙ్మయచరిత్ర' (ఆంగ్లము-413 పు.)-అను బృహద్గ్రంథరాజమున వ్రాసియున్నాఁడు.

అన్నినిఘంటువులలోవలెఁగాక యమరకోశములోని విశేషమేమనఁగా:- ఆంధ్రాంగ్లాదిభాషలలోవలెఁ గాక సంస్కృతమునఁ బదములకే లింగనిర్ణయము చేయఁబడినది. ఉదా. 'భార్య' యనుపదమునకు దార (పుంలింగము.) జాయా (స్త్రీలింగము.) కళత్రమ్ (నపుంసకలింగము). ని మూఁడులింగములలోను బదములు కానవచ్చుచున్నవి. ఇట్లు దుర్బోధమైన లింగనిర్ణయమును అమరుఁడు సుగమముగా నొనర్చి తనగ్రంథమునకు "నామలింగానుశాసన" మనునన్వర్థనామము నిచ్చియున్నాఁడు. ఇట్టిదీని ప్రాముఖ్యమును బట్టియే కాఁబోలును మనభాషలో "అమరము నెమరునకు వచ్చినఁ గావ్యము లెందుకుఁ గాల్పనా" యనులోకోక్తి పుట్టియుండును. అమరము చదివినంతనే ప్రయోజనము లేదు; నెమరునకు రావలయును. లేకున్న నాచదువు గజ్జపుఁజదు వగును.

అమరసింహుఁడు బౌద్ధుఁడు. మహాయానబౌద్ధమతమును, గాళిదాసుని గ్రంథముల నీతఁ డెఱుంగును. ఇతఁడు కవీశ్వరుఁ డైనట్లు గూడఁ దెలియవచ్చుచున్నది. 'సదుక్తికర్ణామృతము'లో నమరసింహకృతములు

---

† ఈతని వైయాకరణత్వమునుగూర్చి మ. మ. శివదత్తశర్మగా రిట్లు వ్రాసియున్నారు: "అస్య వైయాకరణత్వం తు- 'అమరసింహోహి పాపీయాన్ సర్వంభాష్యమచూచురత్'- ఇతిపద్యాత్ సకలభాష్యతత్త్వజ్ఞత్వస్య (సంపూర్ణమహాభాష్యతత్త్వజ్ఞత్వస్య) ప్రతీతేః ప్రతీతమేవ. ఇత్థం భట్టిక్షత్రియేణోక్తిస్తు బౌద్ధత్వేన సకలవైదికవిరుద్ధత్వాత్.'

గ నేకశ్లోకము లుదాహరింపఁబడి యున్నవి. వేణీదత్తుని 'పద్యవేణి' యను సుభాషితగ్రంథమునందుఁగూడ నమరసింహకృతములుగ మూఁడు శ్లోకములు కానవచ్చుచున్నవి. ఆశ్లోకముల నిట నుదాహరించెదను.

సదుక్తికర్ణామృతమునందు (లాహోరుప్రతి.)

౧ సింహః.

శ్లో. అసంజ్ఞాః ఖల్వేతే జలశిఖిమరుద్ధూమనిచయాః
ప్రకృత్యా గర్జన్తి త్వయి తు భువనం నిర్దయమదః
ప్రసీద ప్రారమ్భా ద్విరమ విజయేథాః క్రుధ మిమాం
హరే! జీమూతానాం ధ్వనిరయ ముదీర్ణో న కరిణామ్. (పుట 251.)

౨. నదనద్యౌ.

శ్లో. ఆజన్మస్థితయో మహీరుహ ఇమే కూలే సమున్మీలితాః
కల్లోలాః క్షణభఙ్గురా శ్చ సహసా నీతా పరా మున్నతిమ్
అన్తః ప్రస్తర సంగ్రహో బహిరపి భ్రశ్యన్తి గన్ధద్రుమా
భ్రాతః శోణ న సోస్తి యో నహానది త్వత్సన్నుపదాం విప్లవే. (పు 239.)

3. లక్షితవిరహిణీ.

శ్లో. కుచౌ ధత్తః కమ్పం నిపతతి కపోలః కరతలే
నికామం నిశ్వాసః సరల మలకం తాణ్డవయతి
దృశః సామర్థ్యాని స్థగయతి ముహు ర్బాష్పసలిలం
ప్రకాశ్యోచ్చయం కిఞ్చి త్తవ సఖి హృదిస్థం కథయతి. (పుట 84.)

("కవీన్ద్రవచనసముచ్చయము"లోఁ బై శ్లోకము నరసింహనిర్మితముగాఁ గానవచ్చుచున్నది.)

౪. దురీశ్వరసేవకః.

శ్లో. తోయం నిర్మథితం ఘృతాయ మథునే నిష్పీడితః ప్రస్తరః
పానార్థం మృగతృష్ణికోర్మితరలా భూమి స్సమాలోడితా
దుగ్ధా సేయ మచేతనా జరతీ వద్గాశయా గర్దభీ
కష్టం యత్ఖలు దీర్ఘయా ఘనతృషా నీచో జనస్సేవితః. (పుట 307.)

౫. సముద్రవాతః.

శ్లో. యే కల్లోలై శ్చిర మనుగతా దక్షిణ స్యామ్బురాశేః
పీతోచ్ఛిష్టా స్తదను మలయే భోగిభి శ్చన్దనస్థైః

అన్తర్భ్రాన్తాః ప్రతికిసలయం పుష్పితానాం లతానాం
సమ్ప్రాప్తా స్తే విరహశిఖినో గన్ధవాహాః సహాయాః. (పుట 63.)

౬. స్త్రీమాత్రమ్.

శ్లో. సోఽనఙ్గః కుసుమాని యస్య విశిఖాః పుష్పాణి బాణాసనం
స్వచ్ఛన్దచ్ఛికురా మధువ్రతమయీ పఙ్క్తి ర్గుణః కార్ముకే
ఏతత్సాధన ఉత్సహేత స జగజ్జేతుం కథం మన్మథ
స్తస్యామోఘమయూర్భవన్తి నహి చే దస్త్రాః కురఙ్గీదృశః. (పు. 82.)

౭. గజః.

శ్లో. మధ్యే విన్ధ్యవనం సలీలవసతిః స్వచ్ఛన్దసత్వ ద్విపీ
కన్ధై ర్యస్య సదాశితం భవతిభిః క్రీడా కరిణ్యశ్శతమ్
తల్పం శైవలినీదలాని మిలితో దైవా న్మనూణాం తటే
జిహ్మాస్తామ్యతి సంస్మర న్ననుదినం విన్ధ్యం స గన్ధద్విపః. (పు. 253.)

పద్యవేణిలో నీ మూఁడుశ్లోకములు నమరకృతములుగ నున్నవి.
1. 'ఉన్మాహమ్బుదవన్ధ్యాన్ధతమసి'. 2. 'కస్తూరీ జాయతే కస్య'.
3. 'కాళీభాగ గ్రహావ్యగ్రే'. (పూర్తిగాదొరకలేదు)

అమరకోశమున 3 కాండములు, 27 వర్గములు, 1532½ శ్లోకములును గలవు. ఆవివరముల నీపట్టికయందుఁ గనవగును.

ప్రథమకాండము : 12 వర్గములు- 300 శ్లోకములు.

1. స్వర్గవర్గము.	(73 శ్లో.)	7. శబ్దాదివర్గము.	(4 శ్లో.)
2. వ్యోమవర్గము.	(3) 〃	8. నాట్యవర్గము.	(40) 〃
3. దిగ్వర్గము.	(40) 〃	9. పాతాళవర్గము. }	(13) 〃
4. కాలవర్గము.	(33) 〃	10 భోగివర్గము. }	
5. ధీవర్గము.	(20) 〃	11. నరకవర్గము.	(4) 〃
6. వాగ్వర్గము.	(23)	12. వారివర్గము.	(44) 〃

5 పరిభాషాశ్లోకములు, 2. అనుక్రమశ్లో. [మూల 282 + ప్రక్షిప్త 18=300.]

ద్వితీయకాండము : 10 వర్గములు- 745 శ్లోకములు.

1. భూమివర్గము.	(19 శ్లో.)	6. మనుష్యవర్గము.	(141 శ్లో.) 〃
2. పురవర్గము.	(21) 〃	7. బ్రహ్మవర్గము.	(63)
3. శైలవర్గము.	(9) 〃	8. క్షత్త్రియవర్గము.	(120) 〃
4. వనౌషధివర్గము.	(170) 〃	9. వైశ్యవర్గము.	(113) 〃
5. సింహాదివర్గము.	(46) 〃	10. శూద్రవర్గము.	(47)

(మూలశ్లోకములు: 733; ప్రక్షిప్తములు: 12 =745. శ్లో.)

తృతీయకాండము : 5. వర్గములు—488ɩ శ్లోకములు.

1. విశేష్యనిఘ్నవర్గము.	(113) ɩ	4. అవ్యయవర్గము.	(23)
2 సంకీర్ణవర్గము.	(43)	5. లింగాదిసంగ్రహవర్గము.	(46)
3. నానార్థవర్గము.	(263)	మూలశ్లో. 480, ప్రక్షిప్తములు 8ɩ =488ɩ శ్లో	

— అమరకోశవ్యాఖ్యానములు —

వ్యాఖ్యాననామము.	వ్యాఖ్యాత.	కాలము.
1. అమరకోశపంజిక. (=పదార్థకౌముది)	నారాయణచక్రవర్తి	క్రీ. శ. 1619.
2. అమరకోశపంజిక.	బృహస్పతి.	
3. అమరకోశపదవివృతి. (=లింగాభట్టీయము.)	వంగల లింగాభట్టు.	
4. అమరకోశమాల.	పరమానందశర్మ	క్రీ. 1350—1600.
5. అమరకోశవివేకము	మహేశ్వరుఁడు.	క్రీ. 1582కంటె నవీనము.
6. అమరకోశాదర్శము (=తెనుఁగర్థముతోఁడిపదసూచిక)	సరస్వతీ తిరువేంకటాచార్యులు.	క్రీ. 1886 న ముద్రితము.
7. అమరకోశోద్ఘాటనము. అమరదీపిక.	భట్టక్షీరస్వామి.	క్రీ. 1100 ల ప్రాంతము.
8. అమరపంచిక.	ఆత్రేయవేంకటేశభట్టు.	
9. అమరపంజిక.		
10. అమరపదపారిజాతము.	మల్లినాథుఁడు.	
11. అమరపదముకురము.	రంగాచార్యులు.	
12. అమరపీయూషము.	రామకృష్ణదీక్షితులు.	
13. అమరవివేకము.(?)		
14. కామధేనువు.	సుభూతిచంద్రుఁడు	క్రీ. 1159 ప్రాంతము.
15. కాశిక.	కాశీనాథుఁడు.	
16. కౌముది.	నయనానంద-రామచంద్రులు	
17. క్రియాకలాపము.	ఆశాధరుఁడు.	
18. అ. గురు(నానా?) బాల ప్రబోధిక-తెనుఁగుటీక. ఆ. గురుబాలప్రబోధిని(?)	తాళ్లపాక తిరువేంకటాచార్యులు.	

ɩ ఇట్టిగుర్తుగలచోట ½ శ్లో. తక్కువయని తెలియఁగునది.

వ్యాఖ్యాననామము.	వ్యాఖ్యాత.	కాలము.
19. టీకాసర్వస్వము.	వంద్యఘటీయ సర్వానందుడు.	క్రీ. 1159.
20. త్రికాండచింతామణి.	రఘునాథచక్రవర్తి.	క్రీ. 1650 ప్రాంతము.
21. అ. త్రికాండరహస్యము(=21.ఆ?)		
21. ఆ. త్రికాండవివేకము.	రామనాథవిద్యావాచస్పతి.	క్రీ 17-వ శతాబ్ది.
22. నామలింగాఖ్యకౌముది.	రామకృష్ణతర్కాలంకార భట్టాచార్యులు.	క్రీ. 1550—.
23. పదచంద్రిక.	రాయముకుట బృహస్పతి.	క్రీ. 1431.
24. పదమంజరి.	లోకనాథశర్మ.	
పదార్థకౌముది (=అమరకోశ పంజిక.)	నారాయణచక్రవర్తి.	
25. ప్రదీపమంజరి.	రామేశ్వరశర్మ.	
బాలప్రబోధిక (=గురు (నావా)...!).	తిరువేంకటాచార్యులు.	
26. బాలబోధిని.	గోస్వామి.	
27. బోపదేవానుసారిణి(?).	ముకుందశర్మ.	
28. ముగ్ధబోధిని.	భరతమల్లికుడు.	క్రీ. 1639 ముందు
29 విద్వన్మనోహర.	మహాదేవతీర్థులు.	
30. వైషమ్యకౌముది.	రామప్రసాద తర్కాలంకారుడు.	
31. వ్యాఖ్యాప్రదీపము.	అచ్యుతోపాధ్యాయులు.	
32. వ్యాఖ్యామృతము.	మైథిల శ్రీకరాచార్యులు.	
33. వ్యాఖ్యాసుధ (=సుబోధిని; రామాశ్రమి.)	భానుజీదీక్షితులు.	క్రీ. 17-వ శతాబ్ది.
34. శబ్దార్థసందీపిక.	నారాయణ విద్యావినోదాచార్యులు.	క్రీ. 1475—1525.
35. సారసుందరి.	మథురేశ విద్యాలంకారుడు.	క్రీ. 1666.
సుబోధిని(=వ్యాఖ్యాసుధ.)	భానుజీదీక్షితులు.	
36. సుబోధిని.		

శ్రీజయదేవకవి: అష్టపదులు.

శ్రీమాన్ వింజమూరి వరాహనరసింహాచార్యులుగారు-
సంగీతవిద్వాన్, కాకినాడ.

శ్రీయఃపతినిఁ బ్రఫుల్లమానసమున సాక్షాత్కరించుకొని యాడి, పాడి, యానందమునఁ బులకితశరీరులై, మూర్ఛఁ జెందుచు సంగీతసాహిత్యముల యవినాభావమును రసవంతముగ వెల్లడించు భక్తవాగ్గేయులలో శ్రీజయదేవమహాకవి యొకఁడు. ఈయన,

"వాగ్దేవతాచరితచిత్రితచిత్తసద్మా
పద్మావతీచరణచారణచక్రవర్తీ
శ్రీవాసుదేవ రతికేళి కథాసమేత
మేతం కరోతి జయదేవకవిః ప్రబంధమ్॥"

అని చెప్పుకొనినాఁడు. వాగీశునిరాణి సరస్వతి కలంకారమగు సంగీతసాహిత్యనైపుణ్యమున గీతగోవింద కావ్యమునుఁ బాడినాఁడు. అంతియె కాదు. తా నాడి తనయనువర్తినిఁ బద్మావతినిఁ గూడ నృత్యముఁ జేయించి శ్రీకృష్ణు నేకాగ్రచిత్తమున ననుభవించి సాక్షాత్కరింపఁ జేసికొనినాఁడు. ఈకావ్యమునఁ బాటయు సాహిత్యరచనా చాతురీమాధుర్యమును జవిచూచి యందలి 'శృంగారవివేకతత్త్వము'ను భక్తిమానసమునఁ దెలిసి తద్భావప్రకటన కాలవాల మగునాట్యము నొనర్చుటయు సులభము కాకపోవుటచేఁ గాఁబోలు నిప్పటి పెక్కు సంగీతవేత్తలు, కవులు, భక్తులు, "గీతగోవిందకావ్యము" నంటకున్నారు. ఇది శోచనీయము. ఈమహాకావ్యము పూర్వమునుండియుఁ (౧౧వ శతాబ్దము) పెక్కువ్యాఖ్యానములకు లోనై భారత భూవలయమునఁ జట్టివైచి సామ్రాజ్యముఁ జేసినసంగతి జ్ఞప్తికిఁ దెచ్చుకొనిన మన మీ గ్రంథము నించుకస్థూలముగ నైనఁ దెలిసికొనఁ బ్రయత్నింతుము.

తనగ్రంథము 'గీతగోవిందకావ్య' మని జయదేవకవిరాజు పేర్కొనియెను. కాని యందలిగేయములయొక్క రసప్రాబల్యముచేఁ గాఁబోలు మనమూఁ జయదేవకవి 'అష్టపదు' లనియే చెప్పుకొందుము. శ్లోకములు మున్నగునవియు ఛందోబద్ధము లై యందుచే లయానుగుణ్యము లై యుండినను నాట్యయోగ్యము లై 'గాంధర్వకళావిలాసకౌశల'మున నొప్పి యుండిన వగుట నీగేయములకు వానిలో నగ్రస్థాన మొసఁగఁబడుటచే 'అష్టపదు'లను నామము ప్రసిద్ధముగ నుండుటకుఁ గారణ మగు నుంట గ్రహింపవచ్చును. ముఖ్య మగు సంగతి భారతావనిలోఁ బూర్వపు సంగీతకళ నారయుట కష్టపదులు లక్ష్యదృశ్యములై తనరారుచున్నవి. ౧౧ వ శతాబ్దమునందలి సంగీతము నారయుట కివియే లక్ష్యమున నాధారము లగుచున్నవి. ఈగేయము లెనిమిదిచరణములచొప్పున నుండుట వలనను, అష్టపదు లనఁ బరఁగు ననుట విదితము.

జయదేవుని నివాసము:—జయదేవకవి లక్ష్మణసేనమహారాజు కాలమున నుండినట్లు తెలియుదుము. డాక్టరు బహులర్ లక్ష్మణసేనుఁడు క్రీ. వె. 1116 ప్రాంతమువాఁ డని యెంచెను. రాజేంద్రలాలమిత్ర వల్లాలసేనుని కుమారుఁడు లక్ష్మణసేనుఁడు బంగాళమును క్రీ. వె. 1106 మొదలు 1136 వఱకును బరిపాలించినట్లు తెలిపినాఁడు. జయదేవకవి యీకాలమున (1106-1136 క్రీ. వె) నుండినట్లు తెల్లము. ఈయన నివాసగ్రామము బిందుబిల్వము.* ఇయ్యది పూరీకి సమీపమున నున్నది. ఇప్పుడు ఒరిస్సారాష్ట్రమునఁ జేరినది. కొందఱు జయదేవుఁడు బంగాళాదేశమువాఁ డనునది సరికాదు. ఒరిస్సాదేశముననే యితఁడుండె ననవలయును. ఈయనతండ్రి భోజదేవుఁడు. తల్లి రామాంబ.

పద్మావతీపరిణయము:—ఆయూరనే భక్తుఁడు దేవశర్మ యను విప్రోత్తముఁ డుండెను. ఆయన భక్తివరప్రసాదు, శ్రీజగన్నాథుఁ గొల్చి పద్మావతిని గాంచెను. దినదినప్రవర్ధమాన యై బాలిక నిండుజవ్వనపు సొంపు దలఁదూఁగుచుండ నొక్క నాఁ డామెతండ్రి శ్రీజగన్నాథునకే

*కెందుబిల్వ మనియు, తిందుబిల్వ మనియుఁ గొన్నిచోటులఁ జూతుము.

యాపెను పాణిగ్రహణ మొనర్చుటకుఁ దలఁచియుండ నాదేవుఁడు జయదేవున కామె నొసఁగుట తనకు సమ్మత మని చెప్పుట గ్రహించి యట్లాబిడ్డను జయదేవు నొద్దకుఁ దీసికొనివెళ్ళెను. జయదేవుఁడు తనకుఁ బెండ్లియందు విరక్తి కల దని చెప్పి వారించెను గాని దేవశర్మ భగవంతుని యాజ్ఞ యవిలంఘనీయ మని యెంచి యాకొమార్తె నచ్చట విడిచి వెడలెను. కొంతకాలమువఱకుఁ బద్మావతి జయదేవునకుఁ బరిచర్యఁ జేయుచు నచటనేయుండి తుదకుఁ బరిణయ మాడి కృతకృత్య యాయెను. ఈపాణిగ్రహణ మీయన యచలభక్తిప్రపత్తులకు దోహద మొనర్చుచుండెను. కాని, జడము నశ్వరము నగు సంసారమగ్నతకుఁ దోహ కాకుండెను. వీరిరువు రన్యోన్యానువర్తులై భక్తిప్రభావనిమగ్నులై గీతగోవిందకావ్యమునుఁ బాడి, యాడి, యానర్తకు లై, కవు లై, భక్తు లై, వాగ్గేయులై, మనిరి.

అష్టపదుల ప్రభావము:—జయదేవకవిరాజు భగవంతుని వలగొని సమాధానమున నేకాగ్రత నొంది శ్రీమన్నారాయణుఁ డగు శ్రీకృష్ణుని సాక్షాత్కరించుకొని నవ్వా డెల్ల తనహృదయదీర్ఘికయం దూరుచున్న జీవపరమేశ్వరసంబంధపుటూటలను రసవంత మగువాక్యానుసరణమునఁ జెప్పి "గీతగోవిందకావ్యము" అని నామ మిడెను. గోవిందునిఁ గీర్తించి గానము సేయుట నింకఁ జూతుము. ఈయనకృతి శ్రుతివారిమానసము నావిధముననే ప్రఫుల్లత నొందించి శ్రీకృష్ణుని కట్టెకుటఁ దాండవింపఁ జేయుచుండె ననుటకుఁ బెక్కుసంగతులు యథార్థముగ జరిగినవి, చంద్రదత్తకృతము "భక్తమాల" గ్రంథమునఁ జూతుము. ఇందుచే నీయష్టపదులు భారతభూమియం దమితాదరణ నొందె ననవచ్చును. ఈసంగతులు కొలఁదిగ నిటఁ జెప్పుట యప్రస్తుతము కాదు.

ఒకరా జష్టపదులను బోలు కొన్నిగేయములు విరచించి జయదేవుని వానిఁ బాడుటకుఁ గోరఁగా నందుల కాయన సమ్మతింపలేదు. రాజు కుపితుఁ డాయెను గాని వీ రుభయులుఁ దమతమ గ్రంథములను శ్రీజగన్నాథునిచెంత నుంచి యాదేవునిచే నంగీకరింపఁబడు గ్రంథము నాదరించుట కంగీకరించిరి. అట్లు వారు తమ గ్రంథములను శ్రీజగన్నాథునిచెంత

నుంచి వెడలిరి. మఱునాఁడు చూచునప్పటికి జయదేవుని "గీతగోవింద" మాదేవునిమస్తకమున నుండెను. రాజుగారును శ్రీజయదేవునిఁ గరము మెచ్చుకొని యాదరించి గీతగోవిందమును మిన్నగ నెంచెను.

౧౧ వ యష్టపది "రతిసుఖసారే" అను గేయము నొకసాలెపడుచు విలీనమానసమున నొకబిచ్చగానినుండి నేర్చి పాడుకొనుచుఁ దనచేతి మగ్గమును సాగించుచుండఁ బింఛధరుఁడును, నీలనిభగాత్రుఁడు నాశ్రితసులభుఁడు నగు శ్రీకృష్ణుఁడు తనకట్టెదుట నాపాటకు నృత్యము సేయుచుండఁ గన్నులారఁ గాంచెను. ౧౯ వ యష్టపది యేడవచరణము జయదేవుఁడు "స్మరగరళఖండనం మమశిరసి మండనం దేహి పదపల్లవ ముదారం" అని పాడునంత జ్ఞప్తికలవాఁడై రాధచరణములు శ్రీకృష్ణుఁడు తన మస్తకమునఁ దాల్చుట కడుగుట యసమంజసము నపచారము నని యెంచియిఁక వ్రాయుట మానివైచి గ్రంథమును బద్మావతి కిచ్చి యభ్యంగన మొనర్చుకొనుచుండెను. ఇంతలో శ్రీభగవానుఁడు జయదేవకవివేషమున నరుదెంచి యాగేయము నట్లే పూర్తిచేసి వెడలెను. శ్రీజయదేవుఁడు తన గ్రంథమునందలి గేయము పూర్తియగుటఁ జూచి జరిగినది పద్మావతివలనఁ దెలిసి తనభార్యయొక్క భగవద్దర్శనాదృష్టమునకు మెచ్చుకొని తనయభాగ్యతకుఁ జింతించెను. ఇందుచే నీయష్టపదియందు మాత్రము "జయతిపద్మావతీరమణ జయదేవకవి భారతీభణిత మతిశాతమ్" అను పాఠాంతరము కలదు.

నాయకుఁడు కృష్ణుఁడు:— శ్రీజయదేవకవి రాధాకృష్ణులను దన కావ్యమునకు నాయికానాయకులుగఁ గ్రహించెను. శ్రీకృష్ణుని నిర్హేతుక కటాక్షము, స్వస్వామిత్వము, శేషిత్వము, సౌశీల్యసౌలభ్యాదులు, కల్యాణగుణైకత్వము, మున్నగు ధర్మములు నిరూపించి, యానందించి, కీర్తించి చెప్పుట యీయనగేయములందుఁ జూతుము. "పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణ మే వావశిష్యతే" అను శ్రుతివాక్యముచొప్పున (1) నంతర్యామిత్వ (2) పరమపద (3) వ్యూహ (4) అవతార (5) అర్చావతార స్వరూపములందు సౌలభ్యాదులకుఁ గరము నాశ్రయ మగు దశావతారములందు మిన్నగ నెంచఁబడు శ్రీకృష్ణునియెడ మగ్నమనస్కుఁడై జయ

దేవకవి యిట్లు శ్రీకృష్ణుని నాయకునిగఁ దన కావ్యమునఁ బాడినాఁడు. తక్కినయవతారములందుకన్న సులభత్వమునుఁ బ్రకటించుచు గోగోపకులను వ్రజజనులకుఁ దననారాయణపరత్వమును జాటుచు, నాడి, పాడి, తిరుగుచున్నట్టి వాత్సల్యమును దెలిసియు, గురుఁడై, యాచార్యుఁడై, శ్రీభగవద్గీతను బోధించుట నెఱింగియుఁ బ్రతిభక్తుఁడు-కవి-ఆళ్వారు శ్రీకృష్ణునిఁ బ్రేమించి యుగ్గడించి పాడుచుండిరి.

ఈకావ్యము భక్తిప్రతిపాదితము:— ఈగీతగోవిందకావ్యమున శ్రీజయదేవకవి రాధాకృష్ణులయన్యోన్యప్రేమ-భక్తి-ప్రపత్తుల-ననుభవోపేతముగఁ బాడినాఁడు. రాధామాధవులప్రేమ జీవేశ్వరులసంబంధమును జాటుచున్నది. ఈసంబంధము తొమ్మిదివిధములుగ శ్రీవైష్ణవులు చెప్పుదురు. శ్రుతులందునుఁ దెలియును. అయ్యవి యిట్లు చెప్పఁబడును.

(1) పితృపుత్రసంబంధము. (2) రక్ష్యరక్షకసంబంధము (3) ఆధారాధేయసంబంధము (4) శరీరాత్మసంబంధము (5) జ్ఞాతృజ్ఞేయసంబంధము (6) భోక్తృభోగ్యసంబంధము (7) స్వస్వామిసంబంధము (8) భార్యాభర్తృసంబంధము (9) శేషశేషిసంబంధము.

ఈసంబంధములను భక్తకవులు విలీనమానసమున వర్ణించి చెప్పుట, పాడుట, మనదేశమందు మిక్కుటముగఁ జూతుము. జయదేవకవి యిట్లు రాధామాధవుల శేషశేషిభావమునుఁ బ్రకటించుచు వీరిభార్యాభర్తృసంబంధము ననేకవిధముల విప్రలంభ, సంభోగశృంగారముల చొప్పునఁ గవనముఁ జేసి చెవికిఁ, జిత్తమునకు హాయిఁ గొలుపునట్లు పాడి కావ్య మొనర్చినాఁడు. ఈవిధమున నాయికానాయకులుగ జీవాత్మపరమాత్మలను నిరూపించుట భక్తులు, ప్రపన్నులు, ఆళ్వారాదులకాచారమే. శృంగారవాహిని ప్రపత్తియను యమునాప్రవాహమునఁ జేరుచున్నదియే. శోకాద్భుతభయానకాదినవరసములలో శృంగారము జీవేశ్వరుల పైసంబంధములనుఁ జాటుటకు బాగుగ నుపకరించుటఁ గవులు గ్రహించిరి. కటుతిక్తౌషధగుళికను మధురపదార్థముతోఁ జేర్చి భిషక్కులు దాని సేవింపఁజేయఁ జాలినట్లు భక్తకవులు భక్తిప్రపత్తులు సులభగ్రాహ్య మగుటకు శృంగారాది

రసములను వానికిఁబైపూఁత నొనర్చుట యీదేశమున నాచార మగుచుండెను. ఇట్లు శృంగారము బాహ్యమున నాంతరంగికమున, భక్తి నుప్పతిల్లఁజేయు కావ్యము లీదేశముననే కాక పరిశియా, అరేబియా, మున్నగు దేశములందును గందుము. జయదేవుని యష్టపది యిట్లుండుటఁ దెలియుదుము. అష్టపదులందలి శృంగారమునకు విలీనులై కేవలులై యనువర్తించుట కీకావ్యముఁ దాను జేయనట్లు జయదేవకవియే—

"యద్గాంధర్వకళాసు కౌశల మనుధ్యానం చ యద్వైష్ణవం
యచ్ఛృంగారవివేకతత్వరచనా కావ్యేషు లీలాయితమ్
తత్సర్వం జయదేవపండితకవేః కృష్ణైకతానాత్మనః
సానందాః పరిశోధయంతు సుధియః శ్రీగీతగోవిందతః"

అని హెచ్చరించినాఁడు. అంతియె కాని యష్టపదులు శృంగార వర్ణనలచొప్పునఁ దనరారుచున్న వనియెంచి యాయాశృంగారచేష్టలు, రసాకృతి, విస్పష్టముసేయుసంగతులు, సారాంశములు, కలాశాస్త్రము ననుసరించి ఉదాహరణములు- ఈచొప్పున వ్యాఖ్యానములు గావించుట కవిహృదయమునకు వ్యతిరేక మగుట తప్పదు. ఆయావర్ణనలు కావ్యకళాదృష్టితోఁ గాక కవి కేవలము భౌతికమగ్నతతో మానుషవిషయముగ వర్ణించినట్లు వ్యాఖ్యాన మొనర్చుట యొప్పదు. కాని జయదేవకవి శ్రీకృష్ణునియం దేకాగ్రత నొంది రాధామాధవులసంబంధమును విలీనమానసమున వర్ణించి తాను రాధవలె నగుట కుత్సాహుఁడై రసవంతముగ సరసరసాలంకారయుతముగఁ దనయష్టపదుల వర్ణించెను. బాహ్యమున గోచరించు శృంగారవిషయ మగు సంగతులు వ్యాఖ్యానముల నుదాహరించుచు నందలి తత్త్వము లేక కవి భావించినభక్తిని వ్యాఖ్యానకర్తలు వెల్లడించుట యావశ్యకము. జయదేవునికావ్యమునఁ బెక్కురు వ్యాఖ్యాన మొనర్చిరి. అందు 'కుంభరాణ' కృతము కరమాదరణీయముగ నెంచఁబడుచున్నది. ఈయన సరసముగనే యుండఁగా నాయాశృంగారవర్ణనలభౌతికవిషయములో లత్యాయమున విపులపఱుపకుండఁ దెలుపుటఁ దెలియుదుము కాని కొంద ఱాయాశృంగారవర్ణనల నట్టే కేవలశృంగారశాస్త్రము చొప్పునఁ జెప్పుట యమాయకులఁ బెడత్రోవకు ద్రిప్పుటకు హేతువగు

సంకుము. కొన్ని ప్రయోగములం దుదాహరణముగ "ప్రథమసమాగమ లజ్జితయా- పటుచాటుశతై రనుకూలం" అనుచోఁ బ్రథమసమాగమమం దుఁ బ్రియురాలిని స్వాధీనపఱచుకొను నుపాయములు—

"ప్రథమ మిహా హి దేయా పూగపుష్పాదికం స్యా
స్తదను మధురవచోభి ర్విజయే త్సన్నిధానే
కరతల మథ గాత్రే భ్రామయన్ శక్య దస్యా
శ్చ్రేత ముదరకృష్టిః మంద మాశ్లిష్య దద్యాత్"

ఇట్లును

"కృతపరిరంభణ మంబనయా పరిరభ్యకృతాధర పానమ్"(౧. అష్ట)అను చో "జఘనోపశ్లేష" మనునాలింగన మిటఁ జెప్పఁదు లక్షణ ముదాహరించుటయు "సమాప్త"మను చుంబనము; "లాలాటిక" చుంబనములుఁ గూడఁ జెప్పి వాని లక్షణములుఁ గూడ నుదాహరించుటయు నిట్లు వ్యాఖ్యానములుసేయుట పాండిత్యప్రకటనము నిరూపించునుగాని యన్యముకాదు. అట్లు బాహ్యశృంగారవిషయములను జెప్పినను గవియొక్కనిజభావము, ఆంతరంగికానుభవముఁ గూడ నందుందే తెలిపిన వీరివ్యాఖ్యానములు ఘనములుకాకపోవు. ఇట్లష్టపదులందలి శృంగారముయొక్క నిజతత్వ మును దెలియుట యావశ్యక మగుటయేకాక కవిభావ మదియే కావున నీవిధము నారయుటకు వలయువ్యాఖ్యానాదులు నాకు లభ్యములుకాక పోయినను నాతెలియుచొప్పున క్లుప్తముగ నిట్లుఁ దెలుపుట కుత్స హింతును.

జీవేశ్వరుల భార్యాభర్తృసంబంధము:—జీవేశ్వరుల నవవిధ సంబంధములలో జయదేవకవి భార్యాభర్తృసంబంధమును విశదీకరించి నట్లు తెలిపితిమి. ఇయ్యది యీయన స్వానుభవాపేతముగఁ గూడ దెలిపినట్లు గ్రహియింతుము. తాను భక్తుఁడు. భక్తుఁడు పరమేశ్వరుని బ్రేమించుటలో భార్యవలె స్వయత్న స్వశక్తులను వదలుకొని యట్లు కైంకర్యము చేయుచుండవలె ననుట. అట్లు సంచరించుట విదితము. సీతాపిరాట్టివలె స్వశక్తిని వదలుకొనుటయును, ద్రౌపదివలె లజ్జను బాటింపకపోవుటయుఁ బ్రపన్నుల లక్షణముగ శ్రీవైష్ణవు లెంచుదురు.

రాధ భగవంతు ననుభవించినవిధమును జెప్పుకొనుచుఁ దాను నట్ల యగుట కుద్యుక్తుఁ డాయెను గావుననే జయదేవకవి రాధామాధవుల యీసంబంధమును గవనముచేసి వర్ణింపఁగలిగినాఁడు. భగవంతుని భార్యయై మనవలయు ననుకుతూహలము, ఆర్తి, ప్రపన్నులకుఁ గ్రొత్త కాదు. ఈవిషయమునే జయదేవుఁ డష్టపదులందు వర్ణించినాఁడు. "తిరుప్పావై" (ద్రవిడప్రబంధము) యాండాళ్ శ్రీరంగేశునిరాణియై యుండుటకు శ్రీకృష్ణునికిని గోపికలకునుఁ గలయీసంబంధమును జ్ఞప్తికిఁ దెచ్చుకొని విలీనమానసమున నాసంబంధమునుఁ బాడి తుదకుఁ గృతకృత్య యాయెను. ఈమెపాటలు (పాశురములు) శ్రీవైష్ణవులకు నిత్య మనుసంధనీయములై యున్నవి. ఇట్లే శ్రీజయదేవకృతులును దనరారుచున్నవి. ఇట్లు భగవంతుని భర్తగనెంచి ప్రేమించి మించి తాము భార్యావేషములుధరించినవారు పెక్కురుమనదేశమునఁ బదేపదే చూడఁబడుచున్నారు.

కావ్యమునందలి రాధ దూతికలు:—జయదేవునిరాధ యిందుచే నాత్మగను నీమెచెలికత్తె యాచార్యుఁడుగనుఁ దెలియవచ్చును. ఆచార్యుని యావశ్యకత పురుషకారముకొఱకని వైష్ణవులమతము. జయదేవకవి జీవేశ్వరుల శేషశేషిభావమును వెల్లడించుచు వీరియుభయులసంబంధము శాశ్వతము స్వతస్సిద్ధము ననుసంగతి తొలుతనే తెలుపుటకు నందుఁడు భయపడు బాలకృష్ణుని రాధ కొప్పగించె నని "మేఘై ర్మేదుర మమ్బరం వనభువ శ్శ్యామా స్తమాలద్రుమైః నక్తం భీరు రయం త్వ మేవ తదిమం రాధే!" ఇట్లు పాడినాఁడు. భగవంతు నొక్కక్షణమును వీడలేనట్టి దుర్బలమానసము విడిచినందువలన దుఃఖము తీఁగి చేరవలెనను నార్తి, ఈర్ష్య, కోపము, ఆవేదనము, శిథిలావయవముఁతోఁ దొట్రుపాటు, మున్నగుపెక్కుభావములు భక్తులందుఁ జూతుము. ఈభావములు శ్రీకృష్ణునియం దనురక్త యగురాధయందుఁ జూపుటకు విప్రలంభశృంగారమీజయదేవునకుఁ బెక్కుకాలము(౧౧ సర్గలవఱకు)నుపకరించెను. శ్రీకృష్ణుఁడు తన్ను బరివేష్టించి కైంకర్యము సల్పు పెక్కునిత్యసూరులు మున్నగువారు గోపికాదులవలెఁ దనయొద్దనుండినను బ్రతిజీవుఁడు దన్నుఁ జేరుట కాసించి వారి నభిముఖులుగఁ జేయుట కుపాయముల నిరూపించుచుఁ

బురుషకార మొనర్చుట కీ కావ్యమునందలి మాతికలవంటి యాచార్యుల నియోగించి తనయభిమతము నెఱవేర్చుకొనుభగవత్సంకల్పమును నిర్హేతుకకటాక్షమును జయదేవుఁడు బాగుగఁ దెల్పినాఁడు. ఇందుచే “శ్రీజయదేవభణితవిభవద్విగుణీకృతభూషణం”మని యితఁడు చెప్పికొనినట్లు శృంగారరసమథనము మూలమున భక్తిప్రకృత్తు లను వెన్నను దీసి భక్తుల కొసంగి యిట్లు రెండువిధము లగుకార్యములు తనకావ్యమున నెఱవేర్చుకొనినాఁడు. అందుచే బ్రతివారు నీ కావ్యమునకు విలీను లగుచున్నారు.

సర్గలు, అష్టపదులు:—ద్వాదశస్కంధములు గల శ్రీమద్భాగవతమువలె గీతగోవిందకావ్యము పండ్రెండుసర్గలు కలదై యిరువదినాలుగష్టపదులతో శోభిల్లుచున్నది. ఇందలి కవిత్వనైపుణ్యముఁ గూర్చి జయదేవకవియే యిట్లు చెప్పికొనినాఁడు.

“యది హరిస్మరణే సరసం మనో । యది విలాసకలాసు కుతూహలమ్ ।
మధురకోమలకాన్తపదావలీం । శృణు తదా జయదేవసరస్వతీమ్ ।

ఈకావ్యము నవరసభూయిష్ఠమై వసంతవర్ణన, మన్మథహేళన, చంద్రదూషణ, ప్రకృతిభావన, యిత్యాదిధర్మములతో రసమునుజిల్కునట్లున్నది. పదిసర్గలవఱకు విప్రలంభశృంగారము వర్ణింపఁబడెను. తక్కిన రెండుసర్గలు సంభోగశృంగారమునుఁ జెప్పును. భగవంతునిఁ దలఁచినంతనే కట్టెదుటఁ గోచరింపఁ జేయునప్పటి యాంతరంగికానుభవప్రేమకన్న విప్రలంభశృంగారము చూపునప్పుడు (నట్లు త్వరలో సాక్షాత్కరింపమి) మనస్సు సంక్షోభముఁ జెందిచెంది, శిథిలావస్థ నొంది, భగవద్విరహము ననుభవించి యనుభవించి, తుదకు దివ్యమంగళవిగ్రహసందర్శనము నొందు నప్పటియానందము నవ్య మని యెంచి కాఁబోలు జయదేవుఁడట్లు పెద్దకాలము విప్రలంభశృంగారము చూపునఁ గావ్య మొనర్చెను.

అష్టపదులందలి శృంగారవివేకతత్త్వము:— ఆయాసర్గలకు శ్రీజయదేవకవి చెప్పినపేరు లనుభవవేద్యములుగను నాదరణీయములుగ నున్నవి. ఆయాయష్టపదులందును, మఱి ప్రతిపాదమునను నాయాశృంగారాదివర్ణనలతత్త్వము నిరూపించుచుఁ బోవుట వేఱు వ్యాఖ్యాన మొనర్చుటయె కాక యందులకుఁ దగినపెద్దల కావని వదలుచు, నాయాసర్గలం

దలి రాధామాధవులప్రేమ-భక్తి-శేషత్వము నెట్లు కనుఁగొనుదుమో నా తెలియువిధమున సూచింతును.

ప్రథమసర్గ:— పేరు-సామోదదామోదరము. ఇందు నాలు గష్టపదులు కలవు. విప్రలంభశృంగారము వర్ణింపఁబడెను. నాయిక ప్రౌఢ- ఇందలి (1) వ యష్టపదియందు భగవంతుని సౌలభ్యాదులు ప్రకటించు దశావతారవర్ణనము మంగళాశాసనపూర్వకముగఁ జేయఁబడెను. (2) వ యష్టపది "లలితలవంగ" యనునది- శ్రీకృష్ణుని స్వరూపగుణవిభూతుల నిరూపించును మంగళాశాసనపూర్వకముగ నున్నది. ఇందలి నాయకుఁడు ధీరలలితుఁడు. (3) వ యష్టపదిలో శ్రీకృష్ణుని వాత్సల్యము ధ్వనించు నట్లు జీవుని యెడ నాయనకుఁ గలప్రేమచోకల్పన సల్పువిహారములు వర్ణించి రాధను నట్టి శ్రీకృష్ణునిఁ జేరు మని ప్రోత్సహించు చెలికత్తె వచనముల చొప్పున నాచార్యపురుషకార ముగ్గడింపఁబడెను. ఇందలి నాయకుఁడు దక్షిణుఁడు. (4) వ యష్టపదియందు ముగ్ధప్రియురాండ్రతో విలసితుఁడై యుండు శ్రీకృష్ణుని వర్ణించి నాయికయం దీర్ష్య జనింపఁ జేయు చెలియవాక్యులు చెప్పఁబడెను, ఇట నాయకుఁడు శఠుఁడు, ధృష్టుఁడు, అనుకూలుఁడు. నాయిక లభిసారికలు.

ద్వితీయసర్గపే రక్లేశకేశవము. రాధయనుభవించుస్మరణరూపక మిందువర్ణింపఁబడెను. ఐదవయష్టపది శ్రీకృష్ణుఁడు వేణుగాన మొనర్చుచు నితరస్త్రీల ననురక్తలుగఁ జేసికొనుటను రాధ చూచియు నతనిని మనమున వీడలేకుంటుట దెలుపును. ఈ నాయిక యుత్కంఠిత. ఆఱవ యష్టపది శ్రీకృష్ణుని యెడఁ బాటు వలనఁ దనకుఁగలిగిన తాపార్తిని రాధ దూతికతో వెలడించును. ఈయవస్థలో భగవంతుని యోగమనమున కాసించి యాసించి యాతనివిలాసచేష్టలను దలపోసి శిథిలమానసమున భక్తుఁ డుండు నని తెలుపుట గ్రహింతుము. ఇందలి నాయికయు నుత్కంఠితయే.

తృతీయసర్గముపేరు ముగ్ధమధుసూదనము. ఇందు శ్రీకృష్ణుఁడు "భక్తపరాధీనః" అనున ట్లాయన జీవాత్మానువర్తిత్వము విశదీకరించుట కందుము. ఇ ఏడవయష్టపది శ్రీకృష్ణుని యనుతాపము దెలుపును. తన

సౌలభ్యములఁ బ్రకటించుచు రాధను (జీవుని) వెదకుచు ననువర్తుఁడై యుండునట్టి యనశారవిశేషమునుఁ గూడ నిందుఁ దెలియనగును. నాయకుఁడు ధీరలలితుఁడు.

చతుర్థసర్గము పేరు స్నిగ్ధమధుసూదనము. ఇందు రెండష్టపదులు కలవు. చేతనులవిషయమై నిర్హేతుకకృపారతుం డగు శ్రీకృష్ణునితో రాధయొక్క పారతంత్ర్యమును దెలుపుచుఁ బురుషకారముసల్పు నాచార్య (దూతిక) వచనము నీసర్గయందు వర్ణింపఁబడెను. 8 వ యష్టపదియందు భగవంతుని ప్రేమ మూరయుచు రాధ యున్మాదినివలె నొకప్పుడు నవ్వుచు నొకప్పుడు దుఃఖించుచు నిట్లు పరిపరివిధముల ధ్యానించుటను శ్రీకృష్ణునితో దూతిక తెల్పుచున్నది. ఇట నాయిక విరహోత్కంఠిత. తొమ్మిదవయష్టపది రాధజడయై శరీరావస్థనుఁ దెలియక ప్రకృతిని విసర్జించి సమాధి నొంది యుండు వ్యాధ్యవస్థను దూతిక శ్రీకృష్ణునితోఁ జెప్పుట వర్ణించునది. ఇందలి నాయకుఁడు దక్షిణుఁడు, నాయిక యుత్కంఠిత.

పంచమసర్గ పేరు సాకాంక్షపుండరీకము. ఇందు శ్రీకృష్ణునియాజ్ఞ చొప్పున రాధకడకు దూతిక యరుగుదెంచి శ్రీభగవానుని యభిమతము రాధ (జీవుఁడు) తన్నుఁజేరవలయు నను కాంక్ష... ...యీసంగతులు రాధతోఁ జెప్పుట వర్ణింపఁ బడెను. ఇందు రెం డష్టపదులు కలవు. పదియవయష్టపదిలో శ్రీకృష్ణుఁ డిట్లు రాధకై పరితపించుటయు వెదకుటయు మున్నగు నాతనిచేష్టలు రాధతో దూతిక చెప్పుట కలదు. ఇందలి నాయిక యభిసారిక. ౧౧ వ యష్టపదిలో నున్ముఖులగు చేతనులు భగవంతునిఁ జేరుటలోఁ గాలవిలంబమును జేయక యట్టిభక్తులు తమత్వరనుఁ బురస్కరించుకొనుదు రనునది తెలుపుటకు దూతిక రాధను వేగముగ యమునానదీతీరమునఁ బొదరింటియందుఁ గాచి యుండు శ్రీకృష్ణునిఁ జేరుమని హెచ్చరించుచున్నది.

షష్ఠసర్గము పేరు ధృష్టవైకుంఠము. ఇందు (జీవుఁడు) రాధ శిథిలావయవములు కలిగి యశక్తితో నత్యంతపారతంత్ర్యమున నుండు నవస్థను వెల్లడించుచు దూతిక శ్రీకృష్ణునితో రాధయొక్క యనురాగము నశక్తిచే నెట్లు కదలలేకపోవునది చెప్పుటకలదు. ఇందలి ౧౨ వ యష్టపది రా

ధరయొక్క శిథిలావస్థను దెలుపుచు, నాపె తానే శ్రీకృష్ణుఁడ నను నవి నాభావము ననుభవించుట, లజ్జపడుట, యేడ్చుట, యిట్టిభావములఁ దెలుపును. ఇందలి నాయకుఁడు శఠుఁడు-నాయిక వాసకసజ్జక.

సప్తమసర్గపేరు నాగరనారాయణము. ఆచార్యుఁడు భగవత్పాదారవిందచింతనామృతమునుఁ గ్రోలునట్టి ప్రపన్నులతో భగవద్గుణానుభవము లేక మనుట దుర్ఘటము, నింద్యము, నని తెల్పుచు, నితరాశ్వారులు భక్తులు వీరివైభవము నానందము, లీనత్వమును, గైంకర్యము నిత్యాదులు భగవంతుఁడును వీరిచే నకర్యల నొందుచుండ నప్పటి యాయన పరాధీనత్వము (అర్చకపరాధీనః) అనుట జ్ఞాపకము మున్నగు సంగతులు జయదేవుఁడు లలితరీతి వర్ణించెను. ఇందు నాలు గష్టపదులు కలవు. ౧౩ వ యష్టపదిలో జీవుని యనన్యశరణత్వము వెల్లడించుటకై రాధ తనపరాధీనావస్థలో నెవరు శరణ్య మని విలపించుట వర్ణింపఁబడెను. పదునాల్గవయష్టపదిలోఁ దదితరభక్తులు శ్రీకృష్ణునితో నానందించిన విధము రాధ "కాఽపి మధురిపుణా-విలసతి యువతి రత్యధికగుణా" అని తలఁపుకొనుచు ధ్యానించుట వర్ణింపఁబడెను. ౧౫ వ యష్టపదిలో అర్చకపరాధీనుఁ డగుభగవంతుని భక్తులు వివిధరీతుల స్వాతంత్ర్యముతో ననుభవించుభాగ్యము రాధ స్వాధీనభర్తృకతోఁ గూడి శ్రీకృష్ణుఁడనుభవించు విలాసమును వర్ణించుకొనుచున్నది. ౧౬ వ యష్టపదిలో భగవత్సాక్షాత్కారపూర్వక మగు ననుభవము గలవారి యానందము, మఱి యదిలేనివారి పరితాపము రాధ యనుభవించి వర్ణించుట కలదు. ౧౩,౧౪,౧౫, అష్టపదులందు నాయకుఁడు శఠుఁడు. నాయిక విప్రలబ్ధ. ౧౬ వ యష్టపదియందు ధూర్తుఁడు నాయకుఁడు, ఖండితనాయిక.

అష్టమసర్గపేరు విలక్షలక్ష్మీపతి. ఇందు భగవత్సాక్షాత్కారరూపము వర్ణింపఁబడెను. మఱియు భక్తుఁడు తనయిష్టముచొప్పున భగవంతుఁడు తనకు దృశ్యుఁడు కాక యాయన తను పగురూపమున సాక్షాత్కరించుట నంగీకరింపక పోవుట జయదేవకవి మెంచి వించి వర్ణించినాఁడు. భక్తు లిట్లు భగవంతుఁతో వాదాడుట యాచారముగఁ దోఁచును. శ్రీత్యాగరాజు.

"అడిగి సుఖము లెవ రనుభవించిరి రా - ఆదిమూలమా రామా ?
ఆశ్రయించి వర మడిగిన సీత - అడవికిఁ బో నాయె...... 13
వాసిగ నారదమౌని వర మడుగ - వనితరూపుఁ డాయె
ఆశించి దూర్వాసుఁ డన్న మడుగ - అక్కడె మంద మాయె"-

అని మెత్తి చెప్పినాఁడు. ఇట్టులే ౧౭ వ యష్టపదిలో శ్రీకృష్ణుని సాక్షాత్కారముఁ జేసికొనిన రాధ "యాహి మాధవ! యాహి కేశవ! మా వద కైతవవాదమ్" అని నిష్ఠురోక్తు లాడు ఖండితయువతి విలాపము వర్ణింపఁబడెను. నవమసర్గము పేరు ముగ్ధముకుందము. కాని భక్తుఁడు భగవత్సౌలభ్యము నానందింపక యిప్పుడెల్ల నిష్ఠురోక్తులు పలుకుట కన్న యారాధము నానందించుట యుక్తమని తెలిసి తన తప్పిదమునకు చింతించి కలహాంతరితయై పరితపించు రాధను గూర్చి చెలికత్తియ "మా కురు మానిని! మానమయే" అని చెప్పుట యిందు వర్ణించినాఁడు. ౧౮ వ యష్టపది యీసంగతులు వర్ణించును.

దశమసర్గము పేరు చతురచతుర్భుజము. ఆర్తత్రాణపరాయణుఁడగు శ్రీకృష్ణుఁ డార్తు లగు భక్తులను రక్షించుటలోఁ దన కించిదుదాసీనతకు సహింపమియును వారిని బుజ్జగించుటయును నట్టివారు తనశిరోభూషణములుగఁ దెల్పుటయు జయదేవకవి యిందు వర్ణించినాఁడు. ౧౯ వ యష్టపదిలో రాధతో శ్రీకృష్ణుఁడు చెప్పువాక్యములు వర్ణింపఁబడెను. ఇందు "స్మరగరళఖండనం - మమశిరసి మండనం దేహి పదపల్లవ ముదారం" అని చెప్పుట భక్తులయెడ శ్రీకృష్ణునికిఁ గలపరాధీనత, గౌరవము, వారియందలి యుత్కృష్టతను దెలుపుట కిది గ్రహింతుము.

ఏకాదశసర్గము పేరు సానందదామోదరము. భగవత్సాక్షాత్కారము నొందు భక్తు లందులకుఁ దగినట్లుగ నుండుటకు, మఱి కైంకర్యము చేయుటకు, సంసిద్ధు లగుటయును, నట్లు భగవంతుఁడు వేంచేసి యుండు తావున కరుదెంచుటయు, దివ్యమంగళ విగ్రహ సందర్శ నానంద పరవశమున మైమఱచి యుంటయు, నిట్టిసంగతులు జయదేవకవి స్వానుభవోపేతముగ వర్ణించినాఁడు. ౨౦ వ యష్టపదియందు శ్రీకృష్ణుని యారాధించుటకు కైంకర్యము సేయుటకుఁ దగినవేషము నలంకరించుకొని

యనుసరించునదిగ రాధను చెలికత్తె "మధుసూదనం అనుగత మనుసర రాధే" అని హెచ్చరించుచున్నది. ౨౧ వ యష్టపదిలో శ్రీకృష్ణుని చెంతఁ జేరిన రాధ నాయకునకుఁ గైంకర్యము సల్పి యిష్టార్థసిద్ధి నొందుటకుఁ జెలికత్తె ప్రోత్సహించును. ౨౨ వ యష్టపదిలో దివ్యమంగళవిగ్రహసేవి తానందము నంతఃకలనఁ గలుగు తన్మయత్వమును రాధ పొందె నని "సా దదర్శ గురుహర్ష వశం వద వదన మనంగనివాసమ్" అని చెప్పఁబడెను. ౧౮ మొదలు ౨౨ వ యష్టపదివఱకు నాయకుఁ డనుకూలుఁడు. నాయిక ప్రౌఢ. ద్వాదశసర్గము పేరు సుప్రీతపీతాంబరము. అట్లు దివ్యమంగళ విగ్రహము ననుభవించు భక్తులతో శ్రీకృష్ణుఁడు "క్షణ మధునా నారాయణం అనుగతే మనుసర రాధే" అను నాదేశము చాటఁబడెను. ౨౩ వ యష్టపదిలో శ్రీకృష్ణుఁ డిట్లు రాధతోఁ బలుకుట కలదు. 24 వ యష్టపదిలోఁ బరమాత్మ ననుభవించినరాధ (జీవుని) కైంకర్యప్రియత్వము రాధ వాక్కులచే జయదేవకవి వర్ణించినాఁడు. ఇందలి నాయకుఁడనుకూలుఁడు-నాయికస్వాధీనభర్తృక.

అష్టపదులందలి సంగీతము:—ఇంతదనుక జయదేవకవి శృంగార వివేకతత్వరచనాచాతురిని జూచితిమి. ఇఁకను గాంధర్వకళాసుకౌశలమును జూతము. ఇతని యష్టపదులే పురాతనసంగీతము నారయుటకు వలయు నాధారములుగ నున్నవి. క్రీ. శ. 1106-1136 కాలమున రచింపఁబడిన యీగేయములు జయదేవకవి యేర్పఱచిన రాగములచొప్పునఁ బాడఁబడుట లేదు. గురుపరంపరనుండి చెప్పవచ్చిన గేయము లాయాకాలము ప్రాంతము, భక్తి ననుసరించుట విదిత మగుటచే నీయష్టపదు లెనిమిది శతాబ్దములకాలమునుండి యనేకదేశముల యాచారముల చొప్పునఁ బాడఁబడుచు మార్పుఁ జెందియుంట యాశ్చర్యము కాదు. అనేక వ్యాఖ్యానములకు లోనై యుండుటయుఁ బెక్కువిధము లగు రాగములచొప్పునఁ బాడఁబడుటకుఁ గారణము కాకపోదు. కుంభరాణాకృత మగు 'రసికప్రియ' యను వ్యాఖ్యానమందలి రాగములు కర్ణాటగాయకుల కాదరణీయములుగ నున్నవి. ఈరాగములతో నష్టపదు లిట్లున్నవి:—

అష్టపదుల రాగములు, తాళముల-క్రమము.

సర్గలు.	అష్టపది సంఖ్య.	జయదేవకవి మతము.		వ్యాఖ్యానకర్త మతము.		కర్ణాటకగాయకులమతము.	
		రాగము.	తాళము.	రాగము.	తాళము.	రాగము.	తాళము.
1 వ సర్గ	1	మాళవ	రూపక	మాళవగౌడ	రూపకం	సౌరాష్ట్రం	ఆది
	2	ఘూర్జరీ	నిస్సారు	భైరవి	త్రిపుట	భైరవి	త్రిపుట
	3	వసంత	యతి	వసంత	ఆది	వసంత	ఆది
	4	రామక్రియ	యతి	రామక్రియ	యతి	కామవర్ధని	ఆది
2 వ సర్గ	5	ఘూర్జరీ	యతి	ధన్యాసి	ఆది	తోడి	చాపు
	6	మాళవగౌడ	ఏక	గుణక్రియ	ఏక	కాంభోజి	త్రిపుట
3 వ సర్గ	7	ఘూర్జరీ	యతి	భూపాల	ఆది	బహుళి	చాపు
4 వ సర్గ	8	కర్ణాట	ఏక	కానడ లేక సౌరాష్ట్ర	ఏక	కన్నడ	ఆది
	9	దేశాఖ్య	ఏక	దేశాక్షరీ	ఏక	బిలహరి	ఆది
5 వ సర్గ	10	దేశవరాళి	రూపక	దేశాక్షి	రూపక	ఆనందభైరవి	ఆది
	11	ఘూర్జరీ	ఏక	పాడి లేక ఘూర్జరీ	ఏక	కేదారగౌళ	ఆది
6 వ సర్గ	12	గుణకరీ	రూపక	గుండక్రియ	రూపక	శంకరాభరణం	త్రిపుట

అష్టపదుల రాగములు తాళముల-పథకము.

సర్గలు.	అష్టపది సంఖ్య.	జయదేవకవి మతము.		వ్యాఖ్యానకర్త మతము.		కర్ణాటకగాయకులమతము.	
		రాగము.	తాళము.	రాగము.	తాళము.	రాగము.	తాళము
7 వ సర్గ	13	మాళవ	యతి	అహీరి	ఝంపె	అహీరి	ఝంపె
	14	వసంత	,,	వసంతి లేక సారంగ	యతి	సారంగ	త్రిపుట
	15	ఘూర్జరీ	ఏక	సావేరి లేక ఘూర్జరీ	ఏక లేక చాపు	సావేరి	చాపు
	16	దేశవరాళి	రూపక	పున్నాగవరాళి	ఆది	పున్నాగవరాళి	ఆది
8 వ సర్గ	17	భైరవీ	యతి	భైరవి	ఆది	అరభి	ఆది
9 వ సర్గ	18	ఘూర్జరీ	,,	రామకరీ	ఆది	యదుకులకాంభోజి	త్రిపుట
10వ సర్గ	19	దేశవరాళి	అష్ట	ముఖారి	ఝంపె	ముఖారి	ఝంపె
11వ సర్గ	20	వసంత	యతి	కళ్యాణి	చాపు	కళ్యాణి	ఆది
	21	వరాళి	రూపక	ఘంటా	ఝంపె	ఘంటా	ఝంపె
	22	,,	యతి	మధ్యమావతి లేక మాళవి	ఆది	మధ్యమావతి	ఆది
12వ సర్గ	23	విభాస	ఏక	నాదనామక్రియ	ఆది	నాదనామక్రియ	ఆది
	24	రామక్రియ	యతి	మంగళకైశికి	చాపు	మంగళకైశికి	చాపు

జయదేవకవి ఘూర్జరీరాగము నా అష్టపదులం దుపయోగించెను. ఈరాగముతోఁ గలవి భైరవి, ధన్యాసి, భూపాల, పాడి, సావేరి, రామకరీ రాగములతోఁ జేర్చి వ్యాఖ్యానకర్తలు చెప్పిరి. వీనినే భైరవి, తోడి, బహుళి, కేదారగౌళ, సావేరి, యదుకులకాంభోజి రాగముల చొప్పునఁ గర్ణాటగాయకులు పాడుచున్నారు. ఒక్క రాగమునఁ గల యష్టపదు లిట్లు కాలానుసరణముగ మార్చుట కమనీయము. దేశకాల తత్వము ననుసరించుట సంగీతమునకు ముఖ్య మగుచున్నది. భావానుగుణ్యము రసము, రసానుగుణ్యము రాగము కావున భావము మాఱు కొలఁది రాగము మాఱుచుండుట నీదేశమునఁ జూతుము. ఇప్పటి ఘూర్జరి రాగము పదునేనవ మేళకర్తజన్యమై సరిగమపదనిససనిదపమగరిస-ఇట్లారోహణావరోహణములు కలిగి యున్నది. పూర్వపు ఘూర్జరీరాగమునకిట వ్యత్యాసము కలిగినది.

2. వసంతరాగము 3, 14, 20 అష్టపదులందుఁ జూతుము. ఈ రాగమునకుఁ దుల్యముగ వీనియందు వసంత, సారంగ, కళ్యాణి, రాగములు చేర్చి పాడుచున్నారు.

3. మాళవరాగము 1,13, అష్టపదు లందుఁ జూతుము. వీనియం దిప్పుడు వరుసగ సౌరాష్ట్రము, అహీరిరాగములు చూతుము.

4. రామక్రియ, 4, 24 అష్టపదులందు కలదు. ఈరాగమునకు మాఱుగ కామవర్ధని, మంగళకౌశికి రాగము లిప్పుడు వాడఁబడుచున్నవి.

5. వరాళిరాగము 21,22 అష్టపదులందుఁ జెప్పఁబడెను. ఇందులకు భిన్నముగ నిప్పుడు ఘంటా,మధ్యమావతి రాగములతో వీనినిఁ బాడుచున్నారు.

6. దేశవరాళిరాగము 10,16,19 అష్టపదులందు కలదు. ఇప్పుడు వీనియందు వరుసగా ఆనందభైరవి, పున్నాగు, వరాళి, ముఖారిరాగములు చేర్పఁబడెను.

7. 6 వ యష్టపదియందలి మాళవగౌడ, కాంభోజిగను, ఎనిమిదవయష్టపదియందలి కర్ణాటరాగము కన్నడగను 9 వ యష్టపదియందలి దేశాఖ్యరాగము బిలహరిగను 12 వ యష్టపదియందలి గుణకరీరాగము

శంకరాభరణముగను 17 వ యష్టపదియందలి భైరవిరాగము, అరభి లేక మోహనరాగముగను మార్చి భిన్నరాగములతోఁ బాడుచున్నారు. 23 వ యష్టపదియందలి విభాసరాగమునకు మాఱుగ నాదనామక్రియ రాగము చేర్పఁబడెను.

ఇఁక యతి, రూపకము, ఏకతాళములకు మాఱుగ చాపు, చతురశ్ర, త్రిశ్ర, జాతులు గల త్రిపుట, ఝంపెతాళములుగను వెలయించి పాడుచున్నారు. నిస్సారుతాళముఁ ద్రిపుటగను, అష్టతాళము ఝంపెతాళముగను మార్పఁబడెను.

అష్టపదులు నాట్యయోగ్యములు:—అష్టపదులు గానము సేయుటకు మాత్రము కాక ముఖ్యముగా నాట్యముకొఱకు నిర్మితము లనుట చెల్లును. భావ ముప్పతిల్లు సమయమున విలీనమానసమున నృత్యము సల్పుచు హావభావములతో నాయకానాయికానాయకులరసముం బోషించుచు నీవిధమున జీవపరమేశ్వరసంబంధమును దెలిసి, యనుభవించి, యానందించుటకు మాత్రము జయదేవుఁడు వీని రచించెను. ఈతని గాంధర్వకళాసుకౌశలము ఈవిధ మగునాట్యము నుద్దేశించుచున్నది.

నాట్యము భరతశాస్త్ర మనఁబరఁగు. భావరాగతాళయుతము భరతము. ఇందలి మూఁడు భేదములు- నాట్యము, నృత్యము, నృత్తము లంచుఁ గ్రమముగాఁ జేతనత్వము మెల్లమెల్లగ సన్నగిల నాట్యమునఁ గల భావరాగతాళవిశదీకరణము నృత్యమున రాగతాళాదికముగ మాఱి తుదకు నృత్తమునఁ దాళప్రకటన చోటొనఁ దన్మయత్వమునఁ దాండవమై యిట్లు పరిణామముఁ జెందుట భక్తులనటనయందుఁ దెల్లము. ఇట్లు చేతనత్వమును మార్చిమార్చి నిశ్చలత నొందించి తన్మయత్వము కలిగించి యానందపరవశత నొందుట నృత్యముయొక్క పరమావధి.

నాట్యప్రకటన కావ్యరసప్రకటనానుగుణ్యమై యుండుటధర్మము. ఆయా కావ్యభావముల నంగన్యాసకరన్యాసాదికముగఁ జెప్పుటే నృత్యముయొక్క రూపము. కావ్యము నుచ్చరింపక పోయినను నృత్యమున నాభావమే తెలుపుట భారతీయులసొమ్ము. ఇట్టి భరతశాస్త్రసమ్మతము లగునవే యష్టపదులు. అప్పుడే వానిరసము చిల్కును. జయదేవకవి

యీగోపననే తానాడి, పాడి, తాండవించి, తన పద్మావతినిఁ గూడ నృత్యము సేయించి తన్మయుఁడై తరించెను. ఇట్టిరసము ననుభవించుటకు శక్తి చాలమింగాఁబోలుఁ బెక్కురు గాయకు లష్టపదుల నరయకున్నారు. ఇది శోచనీయము. ప్రతిసంగీతవిద్వాంసుఁడు నష్టపదు లందలి భక్తినెఁఱిఁగి నటించుట కర్తవ్యము కాకపోదు. స్త్రీలుఁ గూడఁ బూర్వమునుండియు నటించుచు రనుట దీజయదేవునిరాణి పద్మావతిచరిత్ర వలనం దెల్లము. నాట్యకళఁ బ్రతివారు నేర్చుటకు యోగ్య మగున దనియు నీకావ్యము నుండి గ్రహింతుము. ఇట్టివిద్య యగు నాట్యమును దిరుగ నుద్ధరించుటకుఁ బ్రతివారుఁ గోరఁబడుచున్నారు.

మఱియొకమనవి.

—క్రొత్తపల్లి సూర్యరావుగారు.—

సంశయముల నడుగుట తప్పుగాదు, ఎఱుఁగని విషయముల నడిగినఁ బెద్దలు (వేత్తలు) తెలియఁ జెప్పుట వారికృత్యము. పరిపూర్ణులు గానివారును వారికిఁ దెలిసిన విషయములను గోరకున్నను లోకమునకు వెల్లడించిన సహృదయులు గలరు. తెలిసియుఁ దెలియ దనువా రున్నారు. తెలియకున్నను దెలిసినట్లు నటించువారు నందందు వెలయుచున్నారు. చూపోపనివారు నోరులు నేర్చికొనిపోదు రనుకొనువారు నచ్చట నచ్చటఁ బరిపూర్ణకోవిదులలో నున్నట్లు తొల్లిటినుండి వదంతులు గలవు. వదంతులే గాదు నిక్కమును తెలియఁ గలము. నిజము నిలుకడమీఁదఁ దెలియఁ గలదు. కాని వదంతులను వానిలోని నిజానిజములను దెలిసికొనుటకుఁ బ్రపంచానుభవమును విమర్శకజ్ఞానమును, యుక్తియును దర్కము ననేకవిషయములకుఁ గావలసి యున్నది. యుక్తులకు దొరకని కింవదంతులు పండితులకు వానిపై విశ్వాసము లేకున్నను వాడుకలో నున్నవాని నెట్లు త్రోసి వేయవచ్చునా యని తటపటాయింపఁ దగిన వదంతులును బెక్కులు వినుచున్నారము. ఇవి యిట్టివి, యివి సత్యము నని నిర్ధారణ చేయుటకుఁ గష్టముగా నున్నది. త్రోసివేసినఁ బ్రపంచమున

కేమి భంగము వాటిల్లునో యను వదంతులును గొన్ని గలవు. నిష్పక్షపాతులగు విద్వాంసులకు సత్యాసత్యముల గుర్తెఱుంగఁగల బుద్ధిమంతులకును, యుక్తులచే సిద్ధాంతపూర్వపక్షములఁ జేయఁజాలిన పండితులకు విమర్శకతానైపుణి వాస్తవ మిది యని, యిది యవాస్తవ మని యూహించు కోవిదులకుఁ జనశ్రుతులలోని సత్యాసత్యములు తెలియక పోవు. సాధారణులకయి నెట్టి యపనిందలు వచ్చిపడినను మన కంతగా నిబ్బంది యుండదు, గాని, పెద్దలు, పండితులు, కవులు, రాజులు, మహాప్రభులు- ఇట్టి వీరిమీఁదికి వచ్చిన నిందలను మన ముపేక్షించి యుండరాదు. అది యెంతవఱకు నిజము, నిజ మనుట కెట్టి గట్టి యాధారమున్నది; కా దనుట కేమి నిదర్శన మున్నది, యని నిర్ణయించి, లోకమున కావిషయ మెఱుక పఱచిన- పెద్దనష్టము వాటిల్లినను, ఇదివఱకున్న నిందయే చాలు నిఁక మీఁద నట్లు విశ్వసింపరా దని జనుల హృదయములలో దృఢముగ నాటుకొనున ట్లొనర్చుట పండితులవిధి. సాధారణులపై నైనను నిందలు మోపుట న్యాయము గా, కావున, నిక్కమారసి యీక్రింది వదంతులు వదంతులో నిక్కములో కనుఁగొని యీపరిషత్పత్రికాముఖముననే లోకోపకార మొనర్పఁ నేను బ్రార్థించుచున్నాఁడను.

౧. నన్నయభట్టు-అథర్వణాచార్యుని భారతమువిషయమై చేసినాఁడనిన యకార్యము. ౨. భీముని ఛందమును గోదావరిలోఁ గలుపుట.

౩. సారంగధరుఁ డెవ్వరు, చిత్రాంగివృత్త మెట్టిది. ఇది రాజమహేంద్రవరములో జరిగినదా.

౪. పోతరాజకవి దున్నుకొనుట శ్రీనాథుఁడు సవారి మెక్కి వెళ్లుట వారికిఁ గల బంధుత్వము.

౫. శ్రీనాథునిపైఁ గలసందేహములను నే నిదివఱకు గోరినవి.

౬. కృష్ణదేవరాయలు తిమ్మరుసుకుఁ గావించిన కృతఘ్నత.

౭. తిక్కనకు మంచముచాటునఁ బసుపుముద్దలతో నీళ్లు పెట్టి పోసికొ మ్మనుట. ౮. నన్నయభట్టుమయినాఁడు, నారాయణభట్టుల భారతమును బూర్తిచేయలేక.

౯. ఇంకను నాకుఁ దెలియని యిట్టివి.

ఆంధ్రజయము.

—కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు, కాకినాడ.—

శ్లో॥ నిధే స్సంజాయతే రత్నం నికషా ల్లభతే రుచిమ్
కవే స్సంజాయతే కావ్యం విమర్శా దశ్నుతే యశః॥

తిక్కనార్యుని విరాటపర్వమును గూర్చి మాయన్నగారు బ్రహ్మశ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారు విపులముగా విమర్శించుచునే యున్నారు. అయినను శ్రీ కోరాడ రామకృష్ణయ్య, ఎం. ఏ. గారు, ఆంధ్రభారతకవితా విమర్శమునఁ బ్రదర్శించిన సాహిత్యవిమర్శనసరణి ననుసరించి, తిక్కన కవీంద్రుని భారతాంధ్రీకరణమునందలి కొన్నిరంగములపై వినోదార్థము కొంచెము ముచ్చటింప నెంచితిని. సాహిత్యచర్చ వివేకానందసాధన మగుటచే నే నీవ్యాపారమును సాగింపఁ గుతూహలి నైతిని. కావున సహృదయు లగుసోదరు లాగ్రహావేశములకు లోనుగాక, శాంతభావముతో నావాదముల నాదరింపఁగోరుచున్నాను.

తిక్కయజ్వ విరాటపర్వమునఁ బాండవులు మాఱువేసములతో విరాటునికోటలోఁ జేరుసమయమునఁ గవ్వడి వడిపిడిన పేడినడపులతోఁ దనకడకు వచ్చుటను గాంచి, యాపార్థివుఁ డప్పార్థుని నీ వెవ్వండ వని యడుగ నే బృహన్నలనామధేయుఁడ నాట్యకలాకోవిదుఁడ నిను సేవింప వచ్చినాఁడ నన నామత్స్యభూపాలుఁ డుత్తరయనుతనకూఁతు నాతనికడఁ జదివింపఁ దలంచి తనతనయఁ బిల్వఁబుచ్చెను.

ఇటఁ దిక్కనకవివరుఁ డుత్తరను రాజసభాభవనమున నవతరింపఁ జేయుచుఁ జేసిన రాజకుమారీయౌవనవైభవవర్ణనమును గాంచినచోఁ బుంస్సంధానమందిరమునఁ బ్రవేశించి, ప్రియునితో సరస మాడ నర్హ మగుకామినీశృంగారభావము పొడకట్టుచున్నది. కాని విద్యాభ్యాసమునకై పాఠశాలాసదనమునకుఁ బోయి యాచార్యునికడ విద్యలఁ బఠింప నభిలషించువిద్యార్థినికి నుండఁదగువినయాదిగుణసంపద స్ఫురింపదు.

తిక్కనార్యుఁడు నిజకావ్యరంగమున యువతీసౌందర్యసౌభాగ్యము నవతరింపఁ జేయుట కిదియే నాంది. ఇప్పట్టునఁ దిక్కన యొనర్చిన యుత్తరావరోహవర్ణనము మృదుపదసుందర మగు ద్రాక్షాపాకమునఁ బడక, క్లిష్టపదబంధుర మగు నారికేళపాకమునఁ బడినది. మధుమాసమాకందసుమసౌరభముచందమున సుందర మగులేఁబ్రాయంపు సోయగము సొంపు, సుఖావగతి మగుచటులు గోమలపదవిన్యాసములతో సాగింపవలయును గాని, ప్రయాసబోధ్యము లగుశబ్దాడంబరములతో నడపింపరాదు. తిలకింపుఁ డాపద్యమును,

"సీ. అల్లఁదనంబున ననువు మైకొనఁ జూచు
నడపుకాంతికి వింతతోడవు గాఁగ
వెడవెడ నూఁగారి వింతమై యేర్పడుఁ,
దారనివళులలో నారు నిగుడ
నిట్టలఁ ద్రోఁచుచు నెలవులుకలమేర,
లెల్లను జిగి మొక్కి యేర్పడంగఁ
దెలుపును నలుపును వెలయంగ మెఱుఁగెక్కు,
తారకంబులఁ గ్రొత్తసముదొడరఁ
జరణములును నడుముఁ జన్నులుఁ గన్నులు
జవ్వనంబు చెన్ను నివ్వటిల్లు
చునికిఁ దెలుపుచుండ నుత్తర చనుదెంచె
నలరువిలుతుపువ్వటమ్ముఁబోలె."

ఈపద్యము పాఠకుల కనాయాసముగా బోధపడుట కను వగు పదములతో నడచుట లేదు. నైఘంటుకసాధ్య మగుశబ్దధ్వానముతో భావన మొనర్చుచున్నది పరికింపుఁ డేమఁగు వారి పద్యంపు సొంపును.

ఉ. ఇంచుక ముద్దు లేనగవు నింక నొకించుకవ్యాకిలాసనసూక్తు ల
ఞ్చంచితలోలదృష్టియు నవారుణపల్లవమండనంబు ని
ర్గించు సలీలయానములు మేలుగ యౌవనలక్ష్మితోడ వ
ర్తించుమృగాక్షిచందము లతిప్రమదంబు ఘటింపఁ జాలవే.

ఈపద్యమునందలి పదలాలిత్యము తిక్కనవ్రాసిన పైపద్యమునం గానరాదు. మఱియుం గవివరుం డుత్తరసౌందర్యమును బాదాదికేశాంతము వర్ణించియున్నాఁడు. ఇట్లు మానవస్త్రీలయౌవనసౌందర్యము నారోహణక్రమముగా వర్ణించుట ధార్మికమర్యాదావిరుద్ధము. ఇది దేవతావనితల వర్ణించునపుఁ డనుసరింపఁదగినమర్యాద. మానవాంగనల వర్ణించునపుడు శిరోజములనుండి పాదములవఱకు నవరోహక్రమముగా వర్ణింపవలయును. ఈధర్మమును మల్లినాథసూరి కుమారసంభవమున పార్వతీవయోవర్ణనసందర్భమునఁ దెలిపియున్నాఁడు కనుఁడు.

"దేవతానాం రూపం పాదాంగుష్ఠప్రభృతి వర్ణ్యతే మానుషాణాం కేశా దారభ్యేతి ధార్మికాః" తిక్కయజ్వ కుమారసంభవవర్ణిత మగు పార్వతీరూపవర్ణనము ననుకరించుచు నుత్తరరూపమును జిత్రించి నట్లు తోఁచెడిని. అదు "కామస్య పుష్పవ్యతిరిక్త మస్త్రం" అను భావమునే "అలరు విలుతు పువ్వుటమ్ముఁబోలె" అని నుడివెను.

ఈయుత్తరావయోవర్ణనము వ్యాసభారతమున లేనే లేదు. ఇది క్రొత్తగాఁ దిక్కనార్యునిచే సృజింపఁబడినది. అసలిట నీయువతీవయోవర్ణనప్రస్తావన యొందులకు?

పోనీ యీసోయగమును విజయునకు వినిపించి యుంపొదవింపు తలంపుతో వ్రాయఁబడిన దందమా! ఇది తిక్కనసోమయాజివచనము కాని కథావస్తువుతో సంబంధించిన ప్రసంగము కాదు. ఇఁక బిల్హణీయమున—

"మోమ మఖిలంబు గన్నుఁగవ ముచ్చట మీఱఁగ వక్షమంతయున్
గామిడిచన్నుదోయి కనుగొను సమస్తము మిన్న చూడఁగా
హేమము తత్తనూవిభవ మీరుచిరాంగికి విద్య చెప్పఁగా
సీమహి నెవ్వఁ డోపు స్మరియించినమాత్రనె భ్రాంతిపుట్టఁగన్."

అనియుచటిమంత్రులు తలంచిన ట్లీమంత్రివరుఁడు బృహన్నల విద్య నేర్పు సమయమున నిట్టు నిందువయసువాని నంటకుండుట యెట్లను తలంపుతో సర్వాంగీణయౌవనసౌందర్యమును వర్ణించె నందమా! ఇదియుం బొసంగదు. ఏమందురా? ఇట విద్య నేర్పవచ్చిన బృహన్నల

బిల్హణీయమునందలి యుపాధ్యాయునివలె రూపగరిమ గలయువకుండు కాఁడు. పరిపూర్ణనపుంసకస్వరూపుఁ డగు పేడివాఁడు. ఇట్టి వానిముందు మందయానలరూపసంపద యడవినిగాసినచందమామవెలుంగుచంద మగును గాని చిత్తవికారకారణము కానేరదు.

ఇంతయె కాకు. కిరీటి కుత్తర భావిబాంధవముచేఁ గోడలగుటను, ప్రస్తుతసంబంధముచే శిష్య యగుటను, బుత్రికగా భావింపఁ దగియున్నది. కావున నిటు శృంగారరసోచిత మగునవయోవర్ణనమును దాండవింపఁ జేయుట యంత యుచితముగాఁ దోఁపదు.

ఇఁక సభ కేతెంచినయుత్తరను గాంచి తత్తఱపాటుతో విరాటుఁడు ప్రదర్శించిన ప్రేమకలాకలాపములఁ జూడఁ జిరకాలము పుత్రికావియోగ పీడితుఁ డగుజనకుఁడు హఠాదాగత యగు నందన నవలోకించినపుడు చెందుభావోద్రేకము ప్రకటిత మగుచున్నది, కాని, యనుదినావలోకిత యగుతనయను గాంచి యింతటియనురాగమును వెలిపుచ్చుట యంత రసవంతముగాఁ గోచరించుట లేదు—చూడుఁడు.

చ. బిగిచి కవుంగిలించి జగతీవిభుఁ డక్కమలాయతాక్షి నె
మ్మొగము మొగంబునం గదియ మోపుఁ గరాంగుళులం గపోలమిం
పుగఁ బుడుకుం బొరింబొరి న, పూర్వవిలోకన మాచరించుఁ గ
ప్పుగుమృదుపాళి నుజ్జ్వలనఖాంకురచేష్ట యొనర్చు సద్గిలన్.

నిజ మారయ నీపద్యము దీర్ఘవియోగసందృష్ట యగు నాయిక యెడ నాయకుని యనురాగచేష్టంబు తెలుపునదిగాఁ జూపట్టుచున్నది, కాని, తండ్రి కూఁతుపైఁ బ్రకటించువాత్సల్యకృత్యముల నంతగా స్ఫురింపఁ జేయుట లేదు.

ఇదియునుం గాక విరాటమహారాజేల పేరోలగమున నీలీల బాలికపై నింతటిమక్కువను బ్రకటింప నెంచె? తనకుఁ గొమరితపైఁ గల యల్లారుముద్దును బృహన్నలకుఁ జూప సమకట్టెనా? ఈమురిపెంపుచేఁతలు మూలమున మృగ్యములు.

వేఱొకసంగతి— తిక్కన యీక్రిందివచనమున విరటుఁడు కిరీటితో నుత్తరను గూర్చి ప్రసంగించినజాలును జిత్త్రించియున్నాఁడు.

వ. "ఇవ్విధంబున గాదిలికూఁతు నుపలాలించి, బృహన్నలదెసం గనుంగొని, సాదరదరస్మితరుచిరాననుండై యిమ్మగువ నీకు నాటగఱపం దగుపాత్రంబగునే యని యడిగి తత్ప్రతివచనంబులయందలి నాగరకత్వంబునకుఁ జిత్తంబు రంజిల్ల మధురసల్లాపంబు సేసి, కర్పూరసహితం బగు తాంబూలంబు వెట్టి, చిత్రంబు లగుచీనాంబరంబు లిచ్చి, మణిమయంబు లగునాభరణంబు లొసంగి, సంభావించి, యవ్విభుండు"

కవివరుఁడిటఁబొందుపఱిచిన "సాదరదరస్మితరుచిరాననుండై" అను సమాసవిశేషణముచే నేమివిశేషము స్ఫురింపఁ జేయనెంచెనో? బృహన్నల పేడిమూర్తినిఁ గాంచుటచేతనా! యీదరస్మిత ముదయించుట? అట్లగుచో సాదరపదము గోదావరిపా లగునుగదా! ఆచార్యునకుఁ దన తనయను విద్యాభ్యాసమునకై యొప్పఁజెప్పునపు డాతనియెడ గౌరవభావము వెలిపుచ్చుట యుచిత మగును గాని, ఈచిఱునగవెంకుల కుపయుక్తమగును? ఇద్ది వెకిలిచేఁతను వెల్లడించును గాని, గురుగౌరవమును బ్రకటింపదే? మఱియు నిట విరటుఁడు గవ్వడితో నాడినమాటల వాలకము చూడ నీప్రసంగము మహారాజగాంభీర్యమునకుఁ దగియున్నట్లు కన్పట్టదు. పఠింపుఁడు."ఇమ్మగువ నీకు నాటగఱపందగుపాత్రం బగునే?" ఈయడుగుట మోటుగా నున్నది. కాని మహారాజున కను వగు నాజ్ఞాకు చూపుట లేదు. ఉత్తరనుగూర్చి నిజవాత్సల్య ప్రకాశక మగుపదము నువాడవలయును గాని, "ఇమ్మగువ=ఈచూఁకుది" అని తెలుపుట సున్నితముగా లేదు. నిజముచే నుత్తరశీలగుణాదుల వెల్లడించి, యీనాబిడ్డ నీకు శిష్య యగుట కర్హయా? యనియో, యీబాలిక నీయొద్ద విద్యార్థినిగాఁ జేరఁ దగునా? యనియో, లేక యీకట్టికి నీకడఁ జనువ యోగ్యత కలదా? యనియో ప్రశ్నించిన నాణెముగా నుండును గాని "యాటగఱపం దగుపాత్రం బగునే?" యని యడుగుట యంత గొప్పగాఁ జూపట్టుట లేదు.

యోగ్యోచితేత్యాదిపదము లుండ వానిని వాడక, యీపాత్రమును జేకొనుట మంత్రిపుంగవుఁడు సోమయాజి యగుటచే యాగసనయమున శ్రోత్రియు లగు ఋత్విజు లుచ్చరించిన స్రుక్స్రువాదిపాత్రములు

శ్రుతిపుటమునఁ బడి ధ్వనించుచుండుటచే నిట నీపాత్రమును బ్రస్తరించె నేమో? ఇఁక నొకవింత. తన ప్రశ్నలకు సవ్యసాచి యెట్టి సమాధానమును దెలిపెనో వెల్లడింపక యే "తత్ప్రతివచనంబులయందలి నాగరకత్వంబునకుఁ జిత్తంబు రంజిల్ల" నని యుప్పొంగుట యెంత సొంపుగా నున్నదియో యోజింపుఁడు. ఇట విజయుఁ డాడిన మాటలయందలి జాణతన మేదియో చక్కఁగాఁ జిత్రించి, యాపైని దనకుఁ గల్గినసంతసమును వెల్లడించిన బాగుగా నుండెడిది. సాహిత్య మన మంజులాలాపములకు నిలయముకదా!

మఱియు బృహన్నల తన్నుఁ గూర్చి చెప్పికొన్న "ఆఁడుఁదనంబు నిక్కముగ నారసి చూచిన లేదు పుంస్త్వము" అను పద్యభావమును బట్టి చూడ నీతఁడు శుద్ధముగ్ధుఁడుగాఁ బొడకట్టుచున్నాఁడు కాని, చతురాలాపనిపుణుఁ డగు నాగరకుఁడుగాఁ జూపట్టుట లేదు. బృహన్నల యితరులకు ననాగరకుఁడుగాఁ గన్పట్టుచున్నను విరటునితో నపవారితముగాఁ దననాగరకతను వ్యక్తము చేసెనేమో?

సందేహము లేదు. అటులే నడచి యుండును. కావుననే యీ రంగమున విరటునివాగ్ధోరణి యల్లునకుఁ బిల్ల నప్పఁజెప్పుచోఁ బువ్వునుల్ల సిల్లఁజేయుచున్నది. పరికింపుఁడు:—

"గీ. నీవు చతురమతివి నీకు నిక్కన్నియ
నప్పగింప నేల యైన నాదు
హృదయ మలరు దీనియెడఁ గనునార్ద్రమై
యుండుఁ గానఁ జెప్పకుండరాదు.

క. నెచ్చెలులతోడ నెంతయు
మచ్చికఁ దనయిచ్చ నాడమరగినయది యై
విచ్చలవిడి నింతకు ము
న్నిచ్చేడియ మెలఁగు శిక్ష యెఱుఁగదు సుమ్మీ.

గీ. బాలకేలివినోదభరము క్రమంబున
విడువఁ గళలయందు వేడ్క సొనిపి
నయముతోడ నర్తనంబుల శిక్షింపు
నెలఁత కేకుగడయు నీవ కాదె."

మఱొకవిశేషము- పైనివ్రాయఁబడినపద్యములలో రెండుమూఁడు
పద్యములభావమును బట్టిచూడ నుత్తర చిన్నబొట్టెగాఁ బొడకట్టుచున్నది
కాని "అల్లఁదనంబున ననువు మైకొనఁ జూచు" అనుపద్యమునఁ దిక్క
కవీంద్రుఁడు వర్ణించిన ప్రౌఢయువతీభావము గోచరింపదు. ఉత్తరకడఁ
బ్రౌఢభావము కల దని యెవరు చెప్పిరందురా? తిక్కనార్యుఁడే; కనుఁడు-
"కదిసి ప్రౌఢవనితకైవడి ముద్దియ ముద్దువట్టఁ దనకు మ్రొక్కుటయు"
అని కవివరేణ్యుఁ డుత్తర తండ్రికి మ్రొక్కినవైఖరినిఁ జూడఁ బ్రౌఢవనితా
ప్రాగల్భ్యము గోచరించుచున్నట్లు వర్ణించి యున్నాఁడు.

అన్నట్లన్నలారా! పితృపాదములకు వందన మొనర్చునపుడు
భక్తి వినయములు వెల్లడింపఁ బడవలయును గాని, యీప్రౌఢిమ యెందు
లకు? లేక ప్రౌఢవనితానమస్కారము లనియు, ముగ్ధనారీవందనము లనియు,
వృద్ధస్త్రీనమస్కృతు లనియు వేఱువేఱు లక్షణము లెవ్వియేనిం గలవా?
ఇదేమి కావ్యనిర్మాణమా? రాజకార్యనిర్వహణమా? ప్రౌఢతఁ జూపుటకు-
నమస్కారాచరణమే! ఇఁకఁ బ్రౌఢి యేమిటికి?

ప్రౌఢవనిత యన నెట్టిదో లక్షణజ్ఞులు వివరించి యున్నారు, పరి
కింపుఁడు, లక్షణమును,

"స్మరమందీకృతవ్రీడా ప్రౌఢా సంపూర్ణయౌవనా" అని-
ఇందులకు లక్ష్యముఁ జూడుఁడు- కొక్కోకమున-

చ. కులుకు మెఱుంగుఁజూపులును గొండెపుఁజేఁతలుఁ దిట్టమాటలున్
జిలిబిలిపాటలుం గలికి చిత్తము మన్మథబంధభేదముం
దలకొనుచుంబనంబులును దాటవపేటవభూషణవ్రజా
బలుకలుఁ గల్గిపైకొనుచు నానఁ దేల్చు ప్రౌఢభామినుల్.

మఱియుఁ బదునాఱేండ్లలోపు వయసు కలది బాల యనియును,
ముప్పదియేండ్లదితరుణి యనియు నేఁబదియైదేండ్లదనుకఁ బ్రౌఢయనియును,
నాపైవయసుది వృద్ధ యనియు వయోనిర్ణయము కలదు. కావున నుత్తర
వయసుముదిరినముదితవలెఁ దండ్రికి నమస్కరించిన దన్నమాట-పదముల
వాడునపుడు ప్రకరణౌచిత్యమును గమనింపవలదా? పిడుగునకు బియ్య
మునకు నొకటే మంత్ర మన్నట్లు శబ్దముల నుపయోగింపనగునా?

కాదు కాదిక్కడ నేదియో కావ్యకల యంతర్లీనమై యుండును. లేకున్న మంత్రివరుఁడు ప్రౌఢపదమును వాడియుండఁడు. కావున శ్రీరామకృష్ణయ్యగారీప్రౌఢవనితవైపు దృష్టిని ద్రిప్పి యిట విలసిల్లుచున్న కావ్యకలాదృష్టిని బాఠకసోదరులకుఁ బ్రకటీకరింపఁ గోరుచున్నాను.

ఇఁక నొకసంగతి. విరటుఁడు కిరీటికడ నీచేడియ కిదివఱ కుపాధ్యాయునియొద్ద విద్య నభ్యసించుజాడయే తెలియ దని, నుడువుటచేత నిద్దియే విద్యాభ్యాసమునకుఁ బ్రాథమికదివస మని విదిత మగుచున్నది. కనుకనే చదువు లేక నెచ్చెలులతో మచ్చికగా నాడుకొను ననియు ను, బాలకేళి మీఁదిభరము క్రమముగా వీడునట్లు కళల శిక్షింపు మనియుఁ బార్థునితో మత్స్యభూపాలునిచేఁ జెప్పఁబడినది.

ఇఁకఁ దిక్కనచేసిన వయఃప్రాగల్భ్యవర్ణనమును విరటునిమాటలను సమన్వయించి చూచినచో నుత్తరకుఁ బదునాఱేండ్లు వయసు వచ్చువఱకుఁ జదువు రా దని తేలును. కాని, యిది యసంభవవిషయము. సామాన్యముగా ద్విజబాలికలకుఁ జిన్ననాఁడే విద్యాభ్యాసముఁ జేయింపఁబడును. అందులో మహారాజపుత్రికలకుఁ బదునాఱేండ్లదనుక గురుశిక్ష లేక యుండునా! ఇదంతయు నేదియో చిక్కుదారినిఁ బడినది కాని, చక్కఁగా సాగినట్లు తోఁపదు.

ఈచిక్కుత్రోవ వ్యాసభారతమునఁ గానరాదు. అట విరటుఁడు బృహన్నలతో నుత్తరకు నృత్తమును నేర్పు మనియెనే కాని, మాగుంటతోడిబొట్టెలతో నాడుకొనుటయే కాని గురుశిక్ష యన నెట్టిదియో యెఱుఁగదు సుమ్మీ యని తెలుపలేదు- వినుఁ డాభాగమును,

“దదామి తే హంత వరం బృహన్నలే సుతాం చ మే నర్తయ యాశ్చ యాదృశీః” దీనిచే నిదివఱకే యీయలివేణి నాట్యకల వినా మిగతవిద్దెల నాఱితేఱిన నారీమణియే యని చెప్పనొప్పు.

మఱియు విరటుఁ డుత్తరహస్తమును బృహన్నలకరమునఁ గదియించి, పుత్రికతో నిట్లు తెలిపెను.

గీ. ఎల్లచుట్టములును దల్లియుఁ దోడును
జెలియుఁ బరిజనంబుఁ జెలువ నీకు

గురువ యింక నొక్క కొఱఁతయు లే దిందుఁ
జేరి బ్రతుకు బుద్ధిగౌరవమున.

ఈపద్యమున వివరింపఁబడిన బోధలు—ఇల్లువిడిచి, చుట్టాలఁ బాసి దూరమున నుండు గురుకులమునకుఁ బోవు ముద్దియల కనువు కాని, ముప్పొద్దులఁ గూ డారగించి మిద్దెలలో నెచ్చెలులతోఁ ముచ్చటగాఁ దండ్రి పజ్జ దిరుగాడుపూఁబోండ్ల కీసుద్దులు సరిపడునా ?

వేఱొకవింత—యింత ప్రసంగము సాగినను సవ్యసాచికి నుత్తర విరటుని చెల్లెలో, మఱఁదలో, కూఁతురో, కోడలో లేక మనుమరాలో తెలియ నవకాశము చిక్కదాయె. విరటుఁడు కిరీటితో నుత్తరను గూర్చి మాటలాడినపుడు "ఇమ్మగువ, ఇక్కన్నియ, ఇచ్చేడియ, నెలఁత, బోటి" అను స్త్రీసామాన్యవాచకములే వాడఁబడినవి కాని, పుత్రి, తనయ, నందన, లోనగుపదము లుపయోగింపఁబడ లేదు. అందుచేతఁ బార్థున కుత్తరావిరాటుల బాంధవ మెట్టిదో తెలిసికొనుటకు సాధ్యము కాదు. ఉత్తర విరటునిసందన యనుసంగతి కవిపాఠకులకుమాత్రము విదిత మగుచున్నది.

విరటుఁడు కవ్వడితో "బాలకేళిమీఁది భరము క్రమంబున విడువఁ గళలయందు వేడ్క సానిపి" అని చెప్పెను గాని పార్థుఁ డాపార్థివుని ప్రార్థనమును నెఱవేర్పఁ జాలఁ డాయెను. కనుఁడు:—

"కురువీరుల గెలిచి తదంబరములలోఁ జిత్రవర్ణభాసురములుగాఁ, దర మెఱిఁగి లోచనోత్సవ,కరములుగా బొమ్మపొత్తికలకుం దెండీ" అని యుత్తరగోగ్రహణవారణసమయమున నుత్తరునితో నుత్తర తెలిపినది. దీనిచే నుత్తరకు బొమ్మలాటపై మిక్కుట మగుమక్కువ కలదు, కాని, యీయాయుబలాట యెంతమాత్రము తొలఁగ లే దని విదిత మగుచున్నది.

అసలు తిక్కయజ్వ చిత్రించిన "అల్లఁదనంబున" యనుపద్యము మొదలు "మనయింట నిచ్చట" అనుపద్యమువఱకుఁ గల గ్రంథము సంస్కృతభాగమున లేదు. ఇది యంతయుఁ దిక్కనార్యుఁడు క్రొత్తగా నల్లిన కయితయే కాని వ్యాసమునివిరచిత మగుకవిత కాదు. మంత్రివరుఁ డీయపరూప మగుమార్పు నెట్టినేర్పుఁ జూపసృజించెనో తెలియవచ్చుటలేదు.

మఱియు నీఘట్టమున విజయుఁడు తనకుఁ దెలియునన్న దండలాసాదివిద్యలు సంస్కృతభారతమునఁ దెలుపఁబడి యుండలేదు. "గాయామి నృత్యామ్యథ వాదయామి భద్రోస్మి నృత్యే కుశలోస్మి గీతే" అని తెలుపఁ బడినది.

మన తిక్కనమంత్రివరుఁడు నాటకకలాచతురుఁ డగుటచేత నీదండలాసాదినాట్యవిద్యలఁ జేర్చినాఁడు. అంతియే కాని యివి బృహన్నలకుఁ బోధపడినట్లు పొడకట్టదు.

మఱియొకనూత్నవిషయము—తిక్కన భారతమున నర్జునుఁడు—

"ఆఁడుఁదనంబు నిక్కముగ నారసి చూచిన లేదు పుంస్త్వముం
బోఁడిమి తప్పియున్నది నపుంసకజన్మ మవశ్యభోగ్యమై
వాఁడిమిగల్గుశాపమున వచ్చెఁ బురాకృతకర్మభాగ్య మే
వాఁడును నేర్చునే తొలఁగ వైవఁగ నోర్వక పోవవచ్చునే"

అని నిండుసభలోఁ దనస్వరూపస్వభావముల వెల్లడించుకొన్నట్లు వ్రాయఁబడినది. విజయుఁ డిట్లు పేరోలగమునఁ దనశాపరూపముల వర్ణించుకొనునా ?

ఇవి కేవలము తిక్కనచే సృష్టింపఁబడిన కవ్వడినుడులు కాని, వ్యాసమునివర్ణితుఁ డగుధనంజయునిపలుకులు కావు. వ్యాసగాండీవిని విరటుఁడు నీ కీక్లిబరూపము రాఁ గారణ మే మని యడుగ నాతఁ డిట్లు తెలిపెను.

"ఇదం తు రూపం మమ యేన కిం తవ ప్రకీర్తయిత్వా భృశశోకవర్ధనమ్! బృహన్నలాం మాం నరదేవ విద్ధి సుతం సుతాం వా పితృమాతృవర్జితామ్॥"

అనఁగా- నా కత్యంతదుఃఖహేతు వగునపుంసకత్వాదికారణవివరణముతో నీ కేమిప్రయోజనము- అని గోప్యముగాఁ బలికెను. కాని, మనయమాత్యశేఖరులకవ్వడి వివరించి నట్లు "ఆఁడుఁదనంబు నిక్కముగ నారసి చూచిన లేదు పుంస్త్వముం" అని నిజావమానరూపమును వర్ణించుకొన లేదు.

వ్యాసభారతమున విరటుఁడు బృహన్నలమాటల నమ్మక, యతని స్వరూపస్వభావాదులఁ గూర్చి కైతవనిపుణు లగు తనమంత్రివరులతో సంప్రతించి వెంటనే నెఱజాణ లగునలివేణులచేఁ బృహన్నలను బరీక్షింపఁ జేసి, వారివలన నిజస్థితిని దెలిసికొని, నపుంసకుఁడే యనువిషయమును స్థిరీకరించి, పిమ్మట నుత్తరయంతిపురమునఁ బ్రవేశింపఁ జేసెను.

"సంమంత్ర్య రాజా వివిధైః స్వమంత్రిభిః
పరీక్ష్య చైనం ప్రమదాభి రాశు వై
అపుంస్త్వ మ ప్యస్య నిశమ్య చ స్థిరం
తతః కుమారీపుర ముత్ససర్జ తామ్"

వ్యాసభారతమున నీరీతి నున్నది. పరిశీలింప నిదియే సమంజస మగురచన కాని గాండీవి తనసపుంసకత్వాదిదోషముల వెల్లడించె ననుట యుచితము కా దని తోఁచెడిని.

తిక్కనసోమయాజి కభిమానస్థాన మైనయీవిరాటపర్వములో నర్జునుఁడు పేడిరూపమున విరాటునిఁ గొల్వవచ్చినయీఘట్టమున నెటనెట నద్వైతదృష్టియుఁగావ్యకళాదృష్టియుఁ బుష్కలములైయున్నవియో విమర్శకు లగుశ్రీరామకృష్ణయ్యగారు వివరముగాఁ దెలుపఁ గోరుచున్నాను.

మఱియొకవిన్నపము-తిక్కనార్యుఁడు "ఇవ్విధంబున గాదిలికూఁతు నుపలాలించి"యనువచనభాగమున "ఆభరణంబు లొసంగి, సంభావించి" యని శ్రోత్రియార్హ మగుసంభావనక్రియను వాకుటచేఁ దిక్కనమంత్రివరునకు వైదికదృష్టిదోషము సోఁకిన దేమో కనుంగొని, మేధానిధు లగు విమర్శకులు తన్నివారణమునకుఁ దగుప్రతిక్రియఁ జేయఁ బ్రార్థించుచున్నాఁడను. విన నున్నాఁడను సరసములగు సమాధానములను.

ఆంధ్రము—అనువాదవాఙ్మయము.

జటావల్లభుల పురుషోత్తముగారు, ఎం. ఏ., కొవ్వూరు.

ఆంధ్రవాఙ్మయ మనువాదముతోనే ప్రారంభ మైన దనునది సువిదితము. పిమ్మటఁ గూడఁ గొన్ని యనువాదగ్రంథములు బయలు దేఱినవి. నేటికిఁ గూడఁ గొన్ని యనువాదములు బయలుదేఱుచున్నవి. ఈయనువాదములు భాషాగౌరవమును దగ్గించుననియు స్వతంత్రరచనలే భాషాగౌరవాపాదకము లనియుఁ దలఁచునాంధ్రులు కొందఱు కలరు. కాని వా రొక్క సంగతిని గుర్తింపవలెను. జ్ఞాన మనునది యొకరి సొత్తు కాదు. అది వివిధకాలములలో వివిధదేశములలో వివిధభాషలలో వెలువడుచుండును. భాష యనునది జ్ఞానమున కుపాధియే కాని భాషయే జ్ఞానము కాదు. మఱొకకాలములోనో మఱొకదేశములోనో బయలుదేఱిన వాఙ్మయమును ద్వేషించువా రెట్టివారో మఱొకభాషలో బయలుదేఱిన వాఙ్మయమును ద్వేషించువారును నట్టివారే. వీ రందఱును నానాదేశకాలభాషలను ద్వేషించువారు మాత్రమే కాక విజ్ఞానమును ద్వేషించువారు కూడ నగుచున్నారు. ఇరువదవ శతాబ్దిలోనివారికిఁ బదుమూఁడవ శతాబ్దిలోని వాఙ్మయ మెట్లు సమాదరణీయమో యట్లే యొకఖండములోనివారికి మఱొకఖండములోనివారి వాఙ్మయమును సమాదరణీయమే; మఱియు నట్లే యొకభాష మాటలాడువారి కింకొకభాష మాటలాడువారి వాఙ్మయమును సమాదరణీయమే. కాని మన మల్పమేధస్సుల మగుటచే నన్నిభాషలను నేర్చి యన్నివాఙ్మయములను జదువలేము. కనుకనే మనలోని కొలఁదిమంది బహుభాషాకోవిదు లాయాభాషలలోని విజ్ఞానమును మనభాషలోనికి దింపి మనము దానిని గ్రహించునట్లు చేయుచున్నారు. అంతర్జాతీయ మైనవిజ్ఞానమహానిధిని విశ్వమానవకోటికి సామ్యవాదపద్ధతిని బంచి యిచ్చుచున్న యీమహానుభావులకు మన మెంతయు ఋణబద్ధుల మై యున్నాము. మానవులకు యోగక్షేమము లపేక్ష్యములు. యోగ మనఁగా మనకు హిత మైనది వచ్చిపడుట. క్షేమ మనఁగా మన కున్నమంచి నశింపకుండుట.

విశ్వమానవకోటిలో భాగమై యున్న యాంధ్రదేశసంభూతులకు వైజ్ఞానికక్షేమము కావలె నన్నచో జ్ఞాన మేదేశములో నేకాలములో నేభాషలో బయలుదేఱి యున్నను వారు దానిని భద్రపఱచుకొనవలసి యున్నది. భగవంతుఁడు, ఇంగ్లండులో షేక్స్పియరును జనింపఁజేసినాఁడు. వానిద్వారా ప్రపంచములో నొకకొంతజ్ఞానమును వ్యాపింపఁజేయుటకును గళను వికసింపఁజేయుటకును భగవంతుఁ డుద్దేశించియుండెను. వానిని గాని యట్టివానిని గాని భగవంతుఁడు మనదేశములో జనింపఁజేయలేదు. ఏమన నట్లు జనింపఁజేయుట, సారస్వతములోఁ బునరుక్తి యెట్టిదోషమో, సృష్టికళలో నట్టిదోషమే యగును. మానవహృదయమును స్తనశల్యపరీక్ష గావించి మానవప్రకృతి యెన్నెన్నిత్రోవలఁ ద్రొక్కుటకవకాశ మున్నదో యన్నిటిని బ్రదర్శించిననాటకకర్త షేక్స్పియరు. ఈతని నీవిషయమున మించినవారు మఱియొక్కరు లేరు. పరమేశ్వరసృష్టిని మనము సార్థకము చేయవలె నన్నచో నాషేక్స్పియరుద్వారమున బయుటకు వచ్చిన వాఙ్మయమును మన మాంధ్రములోని కనువదింపవలదా? విశాలహృదయు లెవ్వరును నిట్టిభాషాన్తరీకరణమును నిరసింపరు. సరికదా మన మాతృభాషలో ననువాదవాఙ్మయ మింతతక్కువ యున్నదే యని చింతింతురు.

అన్నిభాషలలోని యనువాదములకును నేయేచిక్కులు గల్గుచున్నవో యట్టిచిక్కులే మనభాషలోని యనువాదములకును గల్గినవి. ఆంధ్రవాఙ్మయములోఁ ద్రిమూర్తు లని చెప్పఁదగిన నన్నయ తిక్కన యెఱ్ఱాప్రెగడలకుఁ గూడ నీచిక్కే గల్గినది. వారి యనువాదములు యథామూలములు కాక కొన్నిచోట్లను సరళములుగను గొన్నిచోట్ల ననుకరణములుగను గొన్నిచోట్ల స్వతంత్రములుగను నుండుట కీచిక్కే కారణ మని నాయభిప్రాయము. అచిక్కేదన- కవిత్వమునకు భావోద్రేకము (Emotion) అవసరము. భావోద్రేక మనునది యౌరసపుత్రుని వలె మనలోననుండి జనింప వలసినదియే కాని దత్తపుత్రునివలెఁ దెచ్చి పెట్టుకొనఁ దగినది కాదు. ఈభావోద్రేకము లేనిదే కవిత శోభింపదు. భాషాన్తరీకర్త కీయుద్రేకము గలుగుట యసంభవప్రాయము. భావో

ద్రేక మొకవిధ మయిన హృదయానుభూతి. అనుభవము లేకుండఁగ బయటకు వచ్చుమాటలలోఁ బటిమ తక్కువగ నుండును. కనుకనే యనుభవవాఙ్మయ మెక్కుడును ననువాదవాఙ్మయముకంటె మేలుగ నుండును. అనుభవవాఙ్మయమునకును ననువాద వాఙ్మయమునకును నడుమ ననుకరణ వాఙ్మయము గలదు. ఇచటఁ గవికిఁ గొంత యనుభూతి కల్గుటకు వీ లున్నది. కావుననే తమ కావ్యము శుష్క కాష్ఠమువలె నుండక సజీవముగ విలసిల్లవలె నని కోరు ననువాదకర్తలు కొంతవఱ కనుకరణధోరణిలోనికి దిగుచుందురు. నన్నయాదు లవలంబించినపద్ధతిని దిలకింపుఁడు. వారు మహాకవులు; వారు సంస్కృతభారతమును దెలుఁగులోనికి యథామూలముగ దింపవలె ననియే కోరుచో వారికిఁ గల కవితాశక్తి కేమియు వినియోగ ముండదు. అపుడు వారిశిల్పచాతుర్యము మాత్రమే బయటఁ బడును. మూలములోనిపదమునకుఁ దగినపదము వేయుట, మూలములోనిలాలిత్యమును గాని గాంభీర్యమును గాని, తెలుఁగులోఁ గన్పఱచుట మున్నగున వన్నియు శిల్పికృత్యములే కాని కవితాకృత్యములు కావు. ఇవి కవికృత్యములే యని చెప్పినపుడు కవికూడ శిల్పియే యని మన మంగీకరించుచున్నా మని యర్థము. నిజమైన కవిత్వము రసపోషణలో నుండును. అలంకారములను బెట్టుటలో నుండును. ధ్వని, వ్యంగ్యము మున్నగుశోభలను దెచ్చుటలో నుండును కేవలానువాదకర్తకు మూలాదృష్టములైన వీనిని గావించుట కధికారము లేదు. ఇట్లు యథామూలానువాదముఁ గావించువారికి శిల్పచాతుర్యమునే కాని కవితాకౌశలమును గన్పఱచు నవకాశము గలుగదు, కావుననే, నన్నయాది మహాకవులు తమకవితను గూడఁ బ్రదర్శించుటకై యథామూలముగఁ బోవుపద్ధతిని విడిచిపెట్టిరి. ఇది వారియహంభావమును సూచించు నని తలంపరాదు. వారికి మనపైఁ గల యపారప్రేమయే వారి నిట్లు చేయఁ బ్రోత్సహించినది. మన మందఱము వారి కావ్యములను జదివి యానందింపవలె నన్నచో వానిలో జీవ ముండవలెను. జీవ ముండవలె నన్నచో నవి భావోద్రేకము నాధారముగఁ జేసికొని బయలుదేఱవలెను. అట్లు కావలె నన్నచో వారు కొంతవఱకుఁ దమకవితావిహంగమును లేన

రెండుఱెక్కలను విప్పి విహరించుట కవకాశమును గల్పింపవలెను. పంజరములోని పిట్టవలెనే యథామూలానువాదకుని కవితావిహంగమమును రెండుఱెక్కలను విప్పి విహరింపంజాలదు. ఇట్టి విహారావకాశమును గొంతవఱకుఁ గల్పించుకొనుటకే నన్నయాదులు కొంతవఱకు స్వతంత్రమార్గమును ద్రొక్కిరి. కాని ముఖ్యవిషయములలో వారు మూలభారతమునకుఁ గట్టువడకపోలేదు. వాటకుఁ గట్టఁబడి యుండుగో వేవిధముగఁ గట్రాట కనతిదూరములోనే యుండి తన కంకఁబా హైనంతమేరలో యథేచ్ఛముగ మేఁత మేయునో యట్లే యీకవిపుంగవులును మూలవిరాట్టగు పంచమవేదమునకుఁ గట్టువడి యుండి దాని కనతిదూరములోనే తిరుగుచుఁ దమకవితాశక్తినిఁ గన్పఱచియున్నారు.

ఈపద్ధతికి భిన్నమైనపద్ధతిలో నేఁడు కొంతయనువాదవాఙ్మయము బయలుదేఱుచున్నది. కీ. శే. వావిలికొలను సుబ్బారావుగారి రామాయణము యథామూలముగనే వ్రాయఁబడినది. అట్లే మహామహోపాధ్యాయ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిలవారును నించుమించుగ యథామూలముగనే భారతము నాంధ్రీకరించిరి. ఋషిప్రోక్తములైన గ్రంథములలోని ధర్మముల నెఱుఁగఁ గోరువారికిని జారిత్రకపరిశోధకులకును నీగ్రంథము లుపయోగించును.

ఇంతవఱకును నాంధ్రములోనికి వేద మనువదింపఁబడక పోవుట మిగుల శోచనీయము. కొందఱు పూర్వాచారప్రియులు వేదము నాంధ్రీకరించుటను బ్రతిఘటించుచున్నమాట వాస్తవమే, కాని, యీప్రతిఘటనలో న్యాయము గన్పట్టదు. ఇట్లు ప్రతిఘటించువారు మూఁడుకారణములను జెప్పుదురు. (1) వేదమును దేటతెల్లముగ వ్రాయుచో జనులకు దానియందలి గౌరవము తగ్గును. (2) వేదార్థమును గ్రహించి వివరింపఁ దగినవా రిపు డున్నారో లేరో యనునదియే సందేహాస్పదము. కనుక సమర్థుల చేత వేదము ననువదింపఁజేయవలసియుండును. (3) వేదమాంధ్రములోని కనువదింపఁజేయఁబడుచో వేదార్థశ్రవణాధికారము లేని స్త్రీశూద్రాదులుకూడ వేదార్థమును జదువుకొనుటకు వీలగును. ఈ మూఁడాక్షేపణములలో నొక్కటియు నిలుచునది కాదు. (1) వేద

ములో నున్నఘనవిషయములను దెలిసికొనినపుడే ప్రజలకు దానియందు నిజమగు గౌరవము గల్గును. (2) ఆంగ్లము మున్నగుభాషలలోనికి వేదము లిదివఱకే యనువదింపఁబడియున్నవి. ఆయనువాదములను బ్రజలు చదువుకొనుచున్నారు. తెలుఁగులోఁ గూడ నాయాయవసరములను బట్టి వేదమంత్రముల కెవరికిఁ దోఁచిన లేక, యెవరికి వీలైన, యర్థములను వారు వ్రాయుచున్నారు. ఇం దెవరుచెప్పెడియర్థము గ్రాహ్యమో పాఠకులకుఁ దెలియుటకు వీలులేదు. కనుక సర్వజనవిదితమైన వైదికపాండిత్యముఁ గలమహావిద్వాంసులచే వైదికవాఙ్మయమున కంతకును నాంధ్రములో ననువాదము వ్రాయించి ప్రచురింపవలసినయావశ్యకత నేఁ డెంతయో కలదు. ఇట్టిపనిని జేయించుట కాంధ్రసాహిత్యపరిషత్తువంటి మహాసంస్థలే సమర్థములు. (3) గ్రంథము లేనాఁడు ముద్రితములు కాఁ జొచ్చినవో యానాఁడే విజ్ఞానమంతయు విశ్వప్రజాధీనమైనది. వేదముల యాంగ్లభాషాన్తరీకరణములను మ్లేచ్ఛులు మొదలైన యన్యమతస్థులే చదువుచుండఁగా వేదసవిషయమును స్త్రీశూద్రాదులకుఁ దెలియనీయకుండ యత్నింపవలె ననుట మౌఢ్యము. కావున వేదముల యనువాదము లేకుండుట యాంధ్రసారస్వతమున కొకగొప్పలోటు.

షట్ఛాస్త్రములు, షడ్దర్శనములు, స్మృతులు మున్నగుసమస్తార్యవాఙ్మయమును గూడ నాంధ్రములోని కవతరింపవలసియున్నది.

మొదట మనము సంస్కృతగ్రంథముల ననువదించుకొంటిమి. పిమ్మట నాంగ్లగ్రంథముల నెత్తికొంటిమి, తరువాతఁ గొంతవఱకు బంగాళాగ్రంథములవైపుఁ దిరిగితిమి. ఇపుడిపుడు హిందీపుస్తకములను బరివర్తన చేయుచున్నాము. భారతదేశములోని వివిధరాష్ట్రములవా రొకరి భాషనుండి వేఱొకరు గ్రంథములను బరివర్తనముఁ జేసికొనుచో వివిధరాష్ట్రములనడుమ నున్నయంతరము తగ్గి పరస్పరావగాహన మేర్పడి సామరస్యము గల్గును. కాన నట్టిభాషాన్తరీకరణము లత్యవసరము. వివిధరాష్ట్రసారస్వతవిషయములను బ్రచురించి భారతదేశములోని వివిధప్రాంతముల నున్నసారస్వతసేవకులలోఁ బరస్పరావగాహనమును వ్యాపింపఁజేయుటకుఁ బూనుకొనిన "హంస" "Indian PEN" అనురెండుపత్రికలును నభినందనార్హములు.

అనువాదకుఁడు మూలరచయితయొక్క భావములను బూర్తిగాఁ దెచ్చుటయే కష్టము. మూలరచనలోని భాషాసౌందర్యమును దెచ్చుట మఱింత కష్టము. సంస్కృతగ్రంథములను దెనిఁగించువా రెన్ని తత్సమపదములను వేసినను మూలగ్రంథమాధుర్యమును దేలేకున్నారు. అంతియే కాక సంస్కృతశ్లోకములలోని వృత్తములమాధుర్య మనమానము. ఆమాధుర్యమును దెనుఁగుపద్యములలోనికిఁ దెచ్చుట యసాధ్యము. మేఘసందేశమును దెనిఁగించువా రెవరైన నామందాక్రాంతావృత్తమాధుర్యమును దెనుఁగులోనికి దింపఁగలరా యనునది పెద్దసందియము. శ్రీ అనంతపంతుల రామలింగస్వామిగారు కాళిదాసకృత మేఘసందేశమును బాటలరూపమున ననువదించియున్నా రని వినుచున్నాను. అదియునొక నూతన ఫక్కియే.

మొత్తముపై ననువాదవాఙ్మయవిషయములో నాంధ్రము హిందీ, బంగాళీ మున్నగుభాషలకంటె వెనుకఁ బడి యున్న దనుట నిస్సందేహము. సంస్కృతవాఙ్మయములోని ప్రధానగ్రంథముల నైనను మన మింతవఱకు నాంధ్రీకరించుకొనలేము. శాకుంతలనాటక మాంగ్లములోనికి 17౮0 వ సంవత్సరములోనే యనువదింపఁబడినది. దానికి నొకశతాబ్ది పిమ్మటనే కాని మన మానాటకరత్నము ననువదించుకొనలేము. ఇట్టివిషయములు మనకు లజ్జావహము లేకదా! నేఁటికిఁ గూడ వివిధశాస్త్రములలోని పాఠ్యగ్రంథము లాంధ్రములోనికి రాలేదు.

తెనుఁగులో గ్రంథములు వ్రాయఁబడి ముద్రింపఁబడినను దానిని గొనువారు చాలఁ దక్కువగ నుండుటచే రచయితలకుఁ గాని, ప్రకాశకులకుఁ గాని, యార్థికముగ లాభము గల్గుట లేదు. అందునను గ్రంథము పెద్దదై విలువ హెచ్చగుచోఁ గొనువారు మిక్కిలి యరుదు. కనుకనే యుద్గ్రంథములకుఁ గూడ నాంధ్రములో సంగ్రహానువాదములు వెల్వడుచున్నవి. అనువాదమే మూలమునకు సాధారణముగ నన్యాయముఁ జేయును గదా! అందునను సంగ్రహానువాద మెంత మూలదూరముగ నుండునో వేఱుగఁ జెప్పవలెనా? ఒక్కొక్కప్పుడీసంగ్రహానువాదములు మూలగ్రంథకర్త ప్రతిష్ఠను దగ్గించునవిగఁగూడ నుండును. కావున సాధారణముగ సంగ్రహానువాదపద్ధతి ననుసరించుట సమంజసముకాదు.

ముష్టాముష్టిప్రయోగ విచారము.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్., కాకినాడ.

నన్నయభట్టారకుఁడు మహాభారతారణ్యపర్వమున (ఆశ్వా. 3-395) 'భీమాసురవీరుల ముష్టాముష్టిరణచ్ఛటాచ్ఛటశబ్దం బుద్దామం బై' యని ప్రయోగించెను. దీని నిటీవల భారతిలో (ఈశ్వర- మార్గశీర్ష సంచిక) బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు నిరంకుశమని యధిక్షేపించిరి. ఇందులకు శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు నాంధ్రపత్రికయందు నన్నయ యభీష్టముగఁ బ్రయోగించి యుండలే దనియు నది సంప్రదాయసిద్ధమే యనియు సమాధానమును వ్రాసియున్నారు. ముష్టాముష్టిశబ్ద మసాధు వని పలువు రింకను సంశయించుచున్నారు. శ్రీనాథుని కాశీఖండమున (5-150)

కం. ఆహవముచేసి రంగజ
మోహాంధులు గడిమి మెఱసి ముష్టీముష్టిన్
బాహాబాహిఁ గచాకచి
సాహసముఁ జలంబు దివిజసంఘము పొగడన్.

అని వావిళ్ళవారి ప్రతిలో ముద్రితపాఠము (పు 269) కాని యాపుటలోనే 'అన్నిమాతృకలలో ముష్టాముష్టిన్ అని యున్నను ప్రమాద మని సవరింపఁబడినది' యని పరిష్కర్తలు వ్రాసియున్నారు. సాహిత్యపరిషద్భాండాగారమునఁ గలప్రతులలో ముష్టాముష్టి యనియే కలదు. దీనినిబట్టి పరిష్కర్తలు పొరపడి గ్రంథము నెట్లు దిద్దిరో విశదమగుచున్నది. హరవిలాసమున (ఆశ్వా 7-86) ముష్టీముష్టిరణంబు చేసిరి యసన్మోహప్రకారంబులన్ - అని ముద్రితము. ఇదియు వావిళ్ళవారిచేఁ బరిష్కృతమే. రెండుగ్రంథములకును బరిష్కర్త లొకరే. హరవిలాసపు వ్రా. తప్రతులఁ గూడ ముష్టాముష్టియే యుండు ననుకొందును. పండితు లవలోకింతురుగాక.

ముష్టాముష్టి ప్రయోగమును గూర్చి సిద్ధాంతకౌముదియందు 'తత్ర తేనేద మితి సరూపే'(2 2-27)అన్యేషా మపి దృశ్యతే(6-3-137) అను సూత్రముల వ్యాఖ్యానమున 'దీర్ఘ ఇ త్యనువర్తతే కేశేషు కేశేషు గృహీ త్వేదం యుద్ధం ప్రవృత్తం కేశాకేశి- దణ్డైశ్చ దణ్డైశ్చ ప్రహృ త్యేదం యుద్ధం ప్రవృత్తం దణ్డాదణ్డి- ముష్టీముష్టి' అని కలదు. అందులకుఁ దత్త్వబోధినీకారులు వ్యాఖ్యాన మొనర్చుచు 'ఆత్వంవానది' ఇత్యుక్తమ్- తత్ర ఆత్వం వా ఇ త్యపాణినీయమ్. ముష్టాముష్టీత్యుదాహర ణ మప్యప్రామాణికమేవ అతఏవ ఏతచ్చ మనోరమాయాం స్పష్టమ్." అని వివరించిరి. ప్రాచీను లిటులు వ్రాసియుండ నవీనులు పొరపడి రనుట వింత కాదు. వైయాకరణమతములు పెక్కు లుగలవు. శాకటాయనస్య, శాకల్య స్య మొదలగునవి యష్టాధ్యాయియందు మనకుఁ బరిచితములే. ఆయా సంప్రదాయములను భిన్నమతములను గమనింపక మనము కవులను నిరం కుశు లనుట సమంజసము కాదు.

విశ్రామశబ్ద మపాణినీయ మని శంకించి 'తత్రవిశ్రామహేతోః' అను మేఘసందేశప్రయోగమును జాంద్రవ్యాకరణముచే మల్లినాథ సూరి సమర్థించుట మనకు విదితము. అటులే 'అవతరావచాయశబ్దయో ర్దీర్ఘప్రాప్స్వవ్యత్యాసో బాలానామ్' అని వామనుని కావ్యాలంకార సూత్రవృత్తి. (5-2-48) కాని మహాకవి కాళిదాసుఁడు రఘువంశమున 'మాభూత్ పరీవాదనవావతారః' అని ప్రయోగించెను. ప్రౌఢిమాది శబ్దములు నట్టివే.

ముష్టాముష్టిశబ్దము నిఘంటువుల కెక్కిన దనియును నందులకుఁ బ్రమాణము బోపదేవుఁ డనియు శ్రీలక్ష్మీపతి శాస్త్రిగారు వ్రాసిరి. శబ్ద కల్పద్రుమమున నిట్లు కలదు:—

'ముష్టీముష్టి- ముష్టాముష్టి- ముష్టిభి ర్ముష్టిభిః ప్రహృత్య యద్యు ద్ధం వృత్తం తత్- కిలాకిలి ఇతి భాషా ఇతి ముగ్ధబోధవ్యాకరణమ్' ముగ్ధబోధ పదియవశతాబ్దమున కిటీవలిగ్రంథము. దానిచే నన్నయా దుల సమర్థించుటకు వీలుకాదు. శాకటాయన సూత్రముల 'ఆదిజాతే'

అనుసూత్రము కలదు. (పుట 88 సమాససంగ్రహః సూ. 38 శాకటాయనవ్యాకరణము Edited by Gustev Oppert 1893.) దానిపై నభయచంద్రసూరి తనప్రక్రియాసంగ్రహ మను వ్యాఖ్యానమున నిట్లు వ్రాసెను. 'ఇజంతే ఉత్తరపదే పూర్వపద స్యాద్ భవతి। కేశాకేశి దణ్డాదణ్డి ఏవం ముష్టాముష్టి ఖడ్గాఖడ్గి ప్రభృతయః। బహులాధికారాత్ క్వచిదాకారో నభవతి' దీనినిబట్టి ముష్టాముష్టిప్రయోగము సాధువే యగునుగదా. ఇజంత ముత్తరపద మైనచోఁ బూర్వపదమున కాత్వ మీసూత్రమువలన సిద్ధించుచున్నది. ఈశాకటాయనుఁడు క్రీ శ. 7, 8 శతాబ్దములవాఁ డనియుఁ బాణినీయమున నుదహరింపఁబడిన శాకటాయనుఁడు కాఁడనియుఁ దోఁచుచున్నది.

హేమచంద్రుఁడు తన సిద్ధహేమచంద్ర మనువ్యాకరణంబున నిట్లే విధించె ననియు నంకుల కుదాహరణముగాఁ దన ద్వ్యాశ్రయకావ్యంబున 'యష్టాయష్టి యష్టీయష్టి' యనుప్రయోగాంతరముల నిచ్చెననియు శ్రీవల్లె పూర్ణప్రజ్ఞాచార్యులవారు తమభారతలఘుటీకయందు వ్రాసిరి. అందే పాణినీయమతానుసారముగ ముష్టాముష్టిప్రయోగము సాధింప నగు ననియును, తత్ర తేనేద మితి సరూపే. అనుసూత్రమున తేన + అ + ఇదమ్ అని విభజించి, యాకారమును బ్రశ్లేషించినఁ గొన్నిచోటులఁ బూర్వపదంబున కాత్వము వచ్చు నని ముష్టాముష్టిప్రయోగము శ్రీనాగేశభట్టు తనభాష్యప్రదీపమున నుదహరించె ననియు వీరు వ్రాసిరి. కాని భాష్యప్రదీపమున నిదియపాణినీయ మనియును నటులు ప్రశ్లేషించుట భాష్యకారకైయటులకు సమ్మతము కాదనియును, నన్యాసీకారాదుల నిది యప్రసజ్ఞ మనియు వ్యాఖ్యాన మొనర్పఁబడినది. ముగ్ధబోధయందును, బాలమనోరమయందును నపాణినీయ మని నిరాకరింపఁబడినది.

బాహాబాహిప్రయోగమును ముష్టాముష్టివంటిదే. పూర్వపదంబున కాత్వమును విధింపనిచో నిది బాహూబాహవి యనవలసివచ్చును. గాని బాహాబాహి యనునది కూడ సుప్రసిద్ధప్రయోగమే! పైశ్రీనాథుని కాశీఖండపద్యమునఁ నిదియుఁ గలదు. ఈసందర్భమునఁ

కర్ణాటభాషాసంప్రదాయముకూడ నట్టిదనుటకు శబ్దమణిదర్పణభాగము నుదాహరించి శ్రీలక్ష్మీపతిశాస్త్రిగారు బోపదేవుఁడే ప్రమాణ మని ముగించిరి. శాకటాయనమతము నుదాహరించి యుండలేదు. సంస్కృత సారస్వతమున నీప్రయోగము క్వాచిత్కముగఁ గలదు. నిర్ణయసాగర ముద్రిత మగుమహావీరచరితమున ముష్టీముష్టి యనియే కలదు.

ముష్టీముష్టి కచాకచి ప్రహరణ ప్రక్షేప మూర్ధాత్తభిః.
(అంక 6-31.)

కాని తోడరమల్లుగారిచేఁ బెక్కువ్రాఁతప్రతుల యాధారమునఁ బ్రకటింపఁబడిన గ్రంథమున (Oxford University Press 1928) ముష్టాముష్టి యనియే ముద్రింపఁబడినది. అంకులకుఁ బాఠాంతరము లున్నటులు వ్రాయఁబడియుండలేదు అదియే సరియగు పాఠ మని తోఁచెడిని.

సంస్కృతమునసే కాక యాంధ్రమునఁ గూడ నీప్రయోగ మచటనచటఁగలదు. నన్నయశ్రీనాథుల ప్రయోగములు క్రిందనుదాహరింపఁబడినవి. భాగవతమునఁగూడ నీప్రయోగము ప్రాచీనముద్రణములఁ గలదనియు నది యిటీవల మార్పఁబడిన దనియు శ్రీరావుసాహేబు గిడుగు రామమూర్తిపంతులవారు వ్రాసియున్నారు. వావిళ్లవారు 1912 లో ముద్రించిన భాగవతమున 'ముష్టాముష్టి' యనియే ముద్రించి యిటీవల ముష్టీముష్టి యని దిద్ది ప్రకటించిరి. కాని శ్రీరామమూర్తిపంతులుగారు వ్రాసినటు లీప్రయోగ మాంధ్రభాషాస్వభావానుసారముగ వచ్చియుండలేదు. చెకాచెకి, ఎగాదిగ వంటిది కాదు. సంస్కృతభాషాసంప్రదాయసిద్ధము. శాకటాయనభిన్నమతానుసారము సాధువే యగును. అసాధువు కాదు. ఈ ప్రయోగము నన్నయ నిరంకుశత్వమును సూచింపదు. ఇంకను సంస్కృతాంధ్రసారస్వతములఁ బ్రయోగాంతరములు లభ్యమగుచో ముందుఁజూపుదును.

గ్రంథస్వీకారము.

1. అనర్ఘరాఘవము.

మురారికవిరచిత సంస్కృతమునకుఁ దెనుఁగు.

కీ. శే. సత్యవోలు కామేశ్వరరావుగారిచే రచియింపఁబడినది. అంకములు మాత్రమే. ఒకవిశేషము- పాఠకులకు మూలవిషయము గూడఁ దెలియుటకై యెడమప్రక్కను సంస్కృతమును గుడిప్రక్కను దెనుఁగును జేర్చి ముద్రింపఁబడినది. పాఠభేదములు దేశభేదములచే మూలగ్రంథమున వివిధరీతులఁ గొన్ని ప్రతులలో నున్నవి. వానిని విడిచి చూచినచో నిందుఁ గొన్ని సాధారణలోపములు గనఁబడుచున్నవి. మూలములోఁ బ్రాకృతమునకు మాఱు ఛాయ సంస్కృతముననే ముద్రించినారు. వేదములోఁగూడఁ బ్రసిద్ధుఁడైన శునశ్శేఫుఁడు మొదలగు పేరులు- ఈ కవిగారి కసహ్యముగాఁ దోఁచి హ్రస్వబాహుఁడు, వక్రనాసుఁడు, నని మార్చిరి. ఇవిమాత్రమే యెంత చక్కఁగా నున్నవో; నైజముగ వారట్టివారా యనుసంశయము కలుగును. అజామీఢుఁ డనుపేరు నేమిచేయుదురో గదా !

"స్వస్తి భవతే సపరివారాయ" (పుట 23) దీనికిఁ దెనుఁగు లేదు. 'విహస్య' (పుట 90) నవ్వి యనలేదు. ఇతి యథోచిత ముపవిశతః (పుట 96) దీనికిఁ దెనుఁగు లేదు. ద్వితీయాంకములో (పుట 98)

యాతో స్తమేవ చరమాచలచూడదుమ్బా
వక్షైరుహప్రకరజాగరణప్రదీపః
అః సర్వతః స్ఫురతు కైరవమాః పిబన్తు
జ్యోత్స్నాకరమ్భముదరమ్భరయశ్చకోరాః.

ఈశ్లోకము గనఁబడదు. అనుబంధములోఁ జేర్పఁబడలేదు.

"సర్వతోవలోక్య. వత్సలక్ష్మణ-" అనువాక్యమునుగొంత (పుట 98-99) క్రిందిపద్యములోఁ గలిపివేసినట్లున్నది. (పుట 104-105) "ఆలకించి సాభిప్రాయముగా" అని తెనుఁగులో నున్నది. దానికి మూలము లే

దు. (పుట 108) "జగద్గురో గాధినందన" దీనికిఁ దెలుఁగు లేదు. వశిష్టు, వసిష్టు, వసిష్ఠ, వశిష్ఠ-ఇట్టు నియమరహితముగు పొరపాట్లు కొన్నిగలవు. (పుట 90-91) "కథం రజనీచరవినాశోత్థ స్తావిసంస్థుల మార్యహృదయ మతి దీర్ఘదర్శినం కౌశిక మపి న సమ్భావయతి" ఇది ప్రసక్తపుస్తకము లోనిది-బొంబాయి ప్రతిలో-"కథం రజనీచరచక్ర వినాశోత్థ స్తావిసంస్థుల మార్యహృదయ మదీర్ఘదర్శినం భగవన్తమ్ కౌశికమపి సమ్భావయతి." దీనిలో నౌచిత్య మేదో విచారింతురుగాక.

ఈపుస్తకమునకు శ్రీజయపురమహారాజు "లాశయము"ను రచించిరి. శ్రీమాన్ ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులుగారు, ఎం. ఏ, "అవతారిక" రచించిరి. దానిలో మురారికవింగూర్చి విశేషములు దెలియఁగలవు. శతావధాని బ్ర॥ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగా రుపోద్ఘాతమును రచించిరి. దానిలో ననర్ఘరాఘవము దాని యాంధ్రీకరణములు నితర కవుల యాంధ్రీకరణముల తారతమ్యములుం దెలియవచ్చును.

కీర్తిశేషు లగు కామేశ్వరరావుగా రిదివఱ కెన్నో గ్రంథములను రచించుటవలన విఖ్యాతపురుషులు. వీరికొమార్లు శ్రీలక్ష్మీసత్యనారాయణరావుగా రీగ్రంథము నచ్చువేయించి లోకోపకార మొనర్చిరని సంభావించుచున్నారము.

దీనివెల రు ౧. సత్యవోలు లక్ష్మీనారాయణరావు,

బి. ఏ., బి. యల్. గారికి-కాకినాడ వ్రాయవలయును.

---

2. అమరుకకావ్యము.

శిష్టు సర్వశాస్త్రి ప్రణీతము—ఆంధ్రవాచస్పతి కొట్ర శ్యామల కామశాస్త్రిగారు ప్రకటించినది.

కవి దీనిని "అమ్రుక" కావ్యమన్నాఁడు. అమరుక, అమ్రుకనామముల భేదమెఱుఁగఁదగినది. ఇట్టే చంపూకావ్యము జంబూకావ్యములంగూర్చి వేత్తల నడుగవలసియున్నది. "ఎలమి రచింపనేర్పరివి యెన్నక నీ యమ్రుకోక్తకావ్యరింపలర"-అని 14 వ పద్యములో వాడఁబడినది. ఈ చిన్నిమనోహరకావ్యమున కిదివఱ కెన్నో యాంధ్రీకరణములు ప్రకటిం

పఁబడినవి. శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిగారి కుమారుఁడు రచించుటచే నిది యొక్క ప్రశస్తాంధ్రీకరణ మగుచున్నది. ఇట్టిదానిలోఁ దప్పు లమితములుగాఁ బడినవి. అవి, కేవలము వ్రాఁతప్రతిలో నున్నది యున్నట్లుగా నచ్చు వేయుటచే వచ్చిన పెద్దలోపము. గుజిలీప్రతులవలెఁ దప్పులు దిద్దకుండఁగనే యచ్చువేసి రనవచ్చును.

ఈ గ్రంథమునకు శ్రీనిడుదవోలు వేంకటరావు బి. ఏ. గారు విశేషానుభవమున ౧౪ పుటల పీఠికను వ్రాసి గ్రంథముఖమున కలంకారము సమర్పించిరి. దీనిలోఁ బూర్వాంధ్రీకర్తలనుగూర్చియుఁ గవివంశాదికముఁ గూర్చియు విశేషముగఁ జర్చింపఁబడినది. ప్రారంభము గాన మరల నిపుడే చక్కగా దిద్ది ప్రకటించినఁ జాలఁ బ్రశస్తముగా నుండును.

దీనివెల రు 0-4-0. ప్రకాశకులయొద్ద- కాకినాడ సమీపములోని కరపలో దొరకును.

3. The Oriental Literary Digest.

Edited by Dr. S. M. Katre, M. A. PH. D., Poona.

This is a very useful monthly started in Poona by the above Editor in collaboration with scholars like Sukthankar, De, Gode and others. The object is to review from time to time the new books published on oriental subjects in a critical manner. We are sure the Journal will become very popular with all students of Indology and other branches of oriental learning. The annual subscription is Rs. 3/-

ఈ పత్త్రిక పూనాలో ప్రాచ్యగ్రంథ విమర్శనమునకై నూతనముగ స్థాపింపఁబడినది. మాసమున కొకసారి వెలువడును. మనదేశమునఁ బండితులగు సుక్తంకరు, డే, మొదలగువారి సహాయమున నిది నడుపఁబడుచున్నది. ప్రాచ్యపరిశోధనావిషయములను గూర్చిన గ్రంథములను వాని ప్రామాణ్యమును గ్రహింపఁబోవువారి కిది మిక్కిలి యుపయోగకరము.

చందా సంవత్సరమునకు రు 3-0-0.

4. దశమస్కంధము.

తాండవకృష్ణభాగవతము- బ్రహ్మశ్రీ జనమంచి శేషాద్రిశర్మగారిచే రచింపఁబడినది. వెల రు. 4-

గ్రంథకర్తలు సుప్రసిద్ధులు- దత్తమండల కవీశ్వరులు- కావ్యస్మృతి తీర్థ బిరుదాంకితులు- బ్రహ్మాండపురాణాదిబహుగ్రంథనిర్మాతలు, శ్రీమద్రామాయణాంధ్రీకరణానంతరము శ్రీకృష్ణచరితమును రచియింప సంకల్పించి మూలగ్రంథమునఁగల విశేషవిషయములఁ జేర్చి సారమును గ్రహించి మూలమును వదలక శ్రీమద్భాగవతమున దశమస్కంధము నాంధ్రీకరించితి మని పీఠికలో వ్రాసియున్నారు. భాగవతార్థరహస్యములను వివరించుటయే వీరియాశయము. వీరికవిత్వశైలి నాతికఠినము. పోతనభాగవతముతో నిట్టిగ్రంథములఁ బోల్పఁ జనదు. పూర్వకవుల యాంధ్రీకరణోద్దేశము వేఱు. మూలగ్రంథమునందలి విషయమును గ్రహించి కొన్నిఘట్టముల విడిచి రసపోషకము లగువానిని స్వకవితానుగుణ్యముగఁ బెంచి యాంధ్రీకరించిరి. పోతనభక్తిపారవశ్యరసపోషణాదికములు మనకు మైమఱపు పుట్టించి తన్మయు మొనర్చును. గ్రంథకర్తలును దమశక్త్యనుసారము లలితకవనమున శ్రీకృష్ణచరితమును మూలగ్రంథవ్యాఖ్యానానుసారముగ వ్రాయుటయు యుక్తమే. రామకృష్ణచరితముల ననేకులు రచించుచుండుటకు వారిగుణోత్కర్షతయుఁ బూజ్యతయుఁ గారణములుగదా. "స్వసూక్తీనాం పాత్రం రఘుతిలక మేకం కలయతాం, కవీనాం కో దోషః" అనుజయదేవునిసూక్తియిప్పట్టుల సార్థకమగుచున్నది. శ్రీశర్మగారు బాల్యమున, తాండవకృష్ణాభిధానులఁట. అందుచే నీగ్రంథము తాండవకృష్ణభాగవతమనఁబడినది. గ్రంథమును కృష్ణాంకితము. మచ్చున కొకపద్యము—

చ. గలగల మ్రోగు నందియలకాంతుల నగ్రతలంబు గ్రమ్ముచున్
వెలికిని బొఱుచుండ నొకవింతగఁ బాదము లుర్వి మోపుచున్
లలితమరాళరాజగతులన్ మఱపించు గతుల్ చెలంగఁగా
లలనయు శ్యామనాఁ దగి విలాసము మూర్తిధరించినట్లుగన్.

5. సర్వమంగళాపరిణయము—శ్రీకావ్యస్మృతితీర్థ జనమంచి శేషాద్రిశర్మగారిచే రచింపఁబడినకావ్యము. బ్రహ్మపురాణమునఁ గలపార్వతీవి

వాహఘట్టమును గైకొని పెక్కు మార్పులతో రచియింపఁబడినది (అధ్యా 32,33,34). మూలకథ శివునియాధిక్యతను దెలుపుటకై పార్వతీస్వయంవరంబునఁ బార్వతియంకమున నున్న బాలుని శివుఁడు తక్క నొరు లెత్త నశక్తులై రనియు, శివుఁడు దేవతలకు స్వమాహాత్మ్యముచే బాహుస్తంభన మొనర్చుటయుఁ, బార్వతి యతనివరించి పాదములఁ గుసుమమాలిక నర్పించుటయు వర్ణితము. శర్మగారు హరిహరాదుల యైక్యము నెఱింగింప, నారదునిఁ బడరానిదుర్దశల ననుభవింపఁజేసి పార్వతిని వరింప శ్రీహరిని బయన మొనర్చి కథాభాగమును మార్చిరి. నారదుఁ డిం దనుభవించిన దుర్దశలఁ గాంచినఁ బగతురకేనియుఁ గరుణ కలుగక మానదు. మార్పుఁ జెందిన కథాభాగముల రసపోషణము కొంత కొఱవడియున్న దనవలసి యున్నది. హరిహరాదుల యైక్యమును కవిగారు వారిచేతనే పలికించిరి. శ్రీ నాగపూఁడి కుప్పుస్వామయ్య గారు వివిధవిషయములఁ జర్చించి విపులమగు పీఠికను రచించిరి.

6. మనుచరిత్రహృదయావిష్కరణము-కవి-శ్రీజనమంచి శేషాద్రిశర్మగారు మనుచరిత్రము ప్రబంధములలో నుత్తమస్థానము వహియించిన దగుట నద్దానిని విమర్శించి పెక్కువిషయముల మనకీగ్రంథమునఁ దెలిపియున్నారు. వారితోఁ గొన్నివిషయముల మన మేకీభవింపఁజాలకున్నను, వారిప్రయత్నము శ్లాఘాపాత్రము మనఁ దగి యున్నది. పెద్దన జన్మస్థానాదికములు, పాఠభేదములు మున్నగునవి వివరింపఁబడినవి. కృతిపకాలప్రశంస సమర్థింపఁబడినది. గ్రంథకర్త 'లాకాశరామన్నపంచాంగము'లను వదలి ముఖ్యవిషయములనే చర్చింపఁబూనిరి కాని కొన్నిస్థలముల నవియే దొరలినవి. 'దోసెఁడు కొంపలోఁ బసుల క్రొక్కిడి' (పుట 16) 'వరుఁడు చెఱంగుకట్టుకొని...' (పు. 30) వీనికి సంబంధించిన గాథలు పుక్కిటిపురాణములు. విశ్వాసార్హములు గావు. మార్కండేయపురాణమునఁ గలమూలకథ వచనరూపమునఁ దెలుపఁబడినది. 'మారనగ్రంథమును జెంత నునుచుకొని యందలి చమత్కృతుల సంగ్రహించి వ్రాసెనన్న వాదము నిస్సార' మని తెలుపఁబడినది. మారన ననుకరించెనన్నను బెద్ద

నకు గౌరవలోప ముండ దనియే మానమ్మకము. శ్రీనాథుని నెన్నిస్థలములఁ బెద్దన తనగ్రంథమునఁ దలపింపఁజేయుట లేదు? మహాకవుల పోకడలఁ గైకొనిన నది న్యూనతాపాదకము గానేరదు. మనుచరిత్రమునందలి మొదటిమూఁడాశ్వాసముల కథాభాగ వివరణములో విశేషార్థము లీయఁబడినవి. 'అస్మద్గృహంబు పావనము చేసి' యనుచో గృహ మనఁగా దేహమనియు, నర్మగర్భముగాఁ బలుకుచున్నది యగుట 'నాదేహము పావనముచేసి......' అని స్ఫురింపఁ బల్కె ననుట సరసముగా లేదు. ప్రతిపదమునకును ధ్వన్యర్థములఁ దెలుపఁ బూనిన నట్టియర్థములే వచ్చును. 'చిగురుకొమ్మైనఁ జేవ' 'రేవణసారు నెసీరజేక్షణా' మొదలగువాని కీయఁబడునర్థములు తప్పని సరియగు నర్థము లొసఁగఁబడియున్నవి. 'సతులమాయల్' అనుచో సతీశబ్దమును (పు. 123) గూర్చి మీరు వ్రాసినది సరికా దని తలఁతుము. అది 'చెలులమాయ లని' దిద్దనవసరము గాన్పింపదు. కవి దానిని బహుత్వవాచకముగఁ బ్రయోగించియుండ లేదు. 'బాహుమూలరుచు' లనుచో మీరువ్రాసినది విమర్శనీయము. పెక్కువిషయము లీగ్రంథమున వివరింపఁబడినవి. ఇట్టి వివరణములు ముఖ్యములగు ప్రబంధములకును భారతభాగవతాదికములకును రచింపఁబడవలయును. పుక్కిటిపురాణముల విడిచి రసపోషణాదికములనే యింకను విపులముగఁ జర్చించి, సాహిత్యప్రపంచమున నాయాకవుల ప్రాధాన్యమును నిరూపింపవలయు నని మాయాశయముం దెలుపుచు శర్మగారి ప్రయత్నమును శ్లాఘించుచున్నాము. వెల 0-12-0 వావిళ్లవారిచేఁ బ్రకటితము.

7. తిమ్మరుసుమంత్రి:-కవి, శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు-వెల రు ౧-౦-౦. ఆర్యపుస్తకాలయము-రాజమహేంద్రవరము.

ఈగ్రంథము చరిత్రచతురానన బిరుదాంకితు లగు గ్రంథకర్తలచేఁ జిరకాలముక్రిందటనే రచింపఁబడి మరలఁ బ్రకటింపఁబడినది. సకలకర్ణాటరక్షావిచక్షణుం డగు తిమ్మరుసుమంత్రిని గూర్చియును, నాఁటివిజయనగరరాజులనుగూర్చియు, విశేషించి కృష్ణరాయనిగూర్చియుఁ బెక్కువిషయము లిందు వివరింపఁబడినవి. కృష్ణరాయని నిధనకాలము, తిమ్మరుసు కారా

గృహవాసమరణములను గూర్చి సహేతుకముగఁ జర్చింపఁబడినది- పెక్కుస్థలముల గాథలపై నాధారపడి గ్రంథము పెంచఁబడినది. విమర్శనాఫలితము లగు చారిత్రకవిషయములనే గయికొని యీ గ్రంథమును రచించిన నింకను నుపయోగకరముగ నుండియుండును. మహాపురుషుఁడగు తిమ్మరుసు జీవితము నీగ్రంథరూపమున నాంధ్రలోకమున కందిచ్చిన శ్రీమంతులుగారు ధన్యులు అట్టిమహాపురుషులజీవితములే లోకమున కాదర్శప్రాయములు

8. ప్రత్యూషము- కవి, శ్రీ కొమఱవోలు వేంకటసుబ్బారావుగారు బి.ఏ. కాకినాడ- వెల 1-0-0.

ఆంధ్రసారస్వతమున నూతనమార్గముల నిరూపింపఁ బ్రాచీనపద్ధతులఁ గలమెఱుఁగులను గ్రహించి తా నీగ్రంథమును రచించితి ననిగ్రంథకర్తలయాశయము. జయపురసార్వభౌమున కంకితము ఆంగ్లమున నిట్టిగ్రంథమును 'Allegory' అందురు. ప్రకృతివిషయముల గ్రహించి వానికిఁ బాత్రత్వమును ఘటిల్లఁజేసి గ్రంథకర్త లీగ్రంథమును రచించిరి. పాఠకులకు సుగమముగ బోధపడుటకై పీఠికయందుఁ గథాసంగ్రహమును నంతరార్థప్రశంసయుఁ గావింపఁబడినది. 'కవి భావమయశరీరమున సంబరవీథి' నెగయుచు వ్రాసినటులఁ గలదు. పాఠకులును నామార్గముననే విహరించి యీప్రబంధమును జదివి యానందింపవలయును. గ్రంథము ప్రత్యూషమగుట నిం దైనమనుకీమలు గలవు. విషయము సుస్పష్టముగ నుండుటచేఁ గవితయుఁ గొఱవడినది.

9. సత్యభామాసాంత్వనము—లింగనమఖి శ్రీకామేశ్వరకవికృతము. శృంగారకావ్యగ్రంథమండలియందుఁ బ్రచురింపఁబడినది. పదునేడవశతాబ్దమునాఁటి కవిత్వము. తంజావూరు మధురరాజుల కాలమునాఁటి యితరప్రబంధములవలె శృంగారభూయిష్ఠము. మధురనాయకుఁ డగు ముద్దళఘున కంకితము. విపరీత మగుశృంగారవర్ణనలచే నీకాలపుకవు లాంధ్రమున కపయశస్సును జేకూర్చియున్నారు.

౩౯. క్షీరం విహాయారోచకగ్రస్తః సౌవీరరుచి మనుభవతి.

అరోచకగ్రస్తః=ప్రతివస్తువునందును నరుచిగలవాఁడు-సౌవీరం= బియ్యపుకడుగు.

ప్రతివస్తువునందు నరుచి గలవాఁడు పాలువిడిచి కడుగునీళ్లయం దాసక్తుఁ డగును. ఈన్యాయము సర్వదర్శనసంగ్రహములో నక్షపాద ప్రకరణమం దుదాహరింపఁబడినది. "నను సుఖాభివ్యక్తి ర్ముక్తి రితి పక్షం పరిత్యజ్య దుఃఖనివృత్తి రేవ ముక్తి రితి స్వీకారః క్షీరం విహాయారోచకగ్రస్తస్య సౌవీరరుచి మనుభవ తీతి త దేత న్నాటకపక్షపతితం త్వద్వచ ఇ త్యుపేక్ష్యతే॥"

౪౦. కూపమండూకన్యాయము.

మహాజనశ్లాఘనీయమైన యొక పదార్థముయొక్క గొప్పతనమును మూర్ఖుఁ డెఱుఁగఁజాలఁడు.

Home keeping youth have ever homily wits.—
Two gentlemen of Verona.

ప్రసన్నరాఘవములో నీన్యాయ ముదాహరింపఁబడినది. "కథం మామపి దశదిగ్విలాసినీకర్ణపూరీకృతకీర్తిపల్లవం త్రిభువనవీరనామధేయం కూపమండూక ఇవ సాగర మవిఖ్యాత మపదిశసి.-ఉపమితి భావప్రపంచము- ౮౨౭ పుట.

"యో న నిర్గత్య నిశ్శేషాం విలోకయతి మేదినీమ్
అనేకాశ్చర్యవృత్తాన్తాం స నరః కూపదర్దురః"

౪౧. కాకదంతపరీక్షాన్యాయము.

ఈన్యాయము వ్యర్థమైన పనిని దెలియఁజేయుటకుఁ బ్రవర్తించును. కఠోపనిషత్తులో- "నచికేతో మరణం మానుప్రాక్షీః" అనుమంత్రవ్యాఖ్యానములో శంకరాచార్యులవారీన్యాయమును వాడుకచేసిరి. "నచికేతో మరణం మరణసంబద్ధం ప్రశ్నం ప్రేత్యాస్తి నాస్తీతి కాకదన్తపరీక్షారూపం మానుప్రాక్షీః".

౪౨. ఏకవృన్తగతఫలద్వయన్యాయము.

ఒకతొడిమకు రెండుపండ్లు వ్రేలాడుట. ఒకశబ్దమునకు రెం డర్థములు. దీనిని బహుళముగా నాలంకారికులు వాడిరి. దండి కావ్యాదర్శ

ము ౨. ౩౧౦ కారికవ్యాఖ్యానమును జూడుఁడు. శ్లిష్టమిష్ట మనేకార్థ మేకరూపాన్వితం వచః తదభిన్నపదం భిన్నపదప్రాయ మితి ద్విధా.

శ్లో. అసా వుదయ మారూఢః కాన్తిమాన్ రక్తమణ్డలః రాజా హరతి లోకస్య హృదయం మృదుభిః కరైః- కావ్యప్రదీపనవమోల్లాసమందు- "వాచ్యప్రభేదభిన్నా య ద్యుగపద్భాషణస్పృశః శ్లిష్యన్తి శబ్దాః శ్లేషోఽసా వక్షరాదిభి రష్టధా" ఈకారికావ్యాఖ్యానమందు- "అక్షరాదిభి రితి వర్ణపదలిఙ్గభాషాప్రకృతిప్రత్యయవిభక్తివచనభేదాదష్టధా శ్లేష ఇత్యర్థః.

౪౩. కాకతాళీయన్యాయము.

కాకి తాటిచెట్టుమీఁద వ్రాలినది. ఆక్షణమందే తాటిపండు పడి దానితల పగిలినది. ౫-౩-౧౦౬ పాణినిసూత్రముపై కాశికావృత్తిలో "కాకతాళీయము, అజాకృపాణీయము, అంధకవర్తకీయము, ఈమూఁడును సమానార్థము లని. అతర్కితోపనతము, కాకాగమనము, యాదృచ్ఛికము- తాళఫలపతనము, అట్లే

౪౪. అజాకృపాణీయన్యాయము.

అజా=మేఁక-కృపాణ=కత్తి. ఆకస్మికముగా మేఁకమీఁదఁ గత్తిపడఁగా మేఁకపీఁక తెగి చచ్చిపోయెను.

ఇదియును గాకతాళీయన్యాయతుల్యమే; కాని దానికిని దీనికి నన్నభేద మిది. కాకతాళీయన్యాయ మతర్కితముగా సంభవించిన యిష్టానిష్టలాభములను దెలియఁజేయును- అజాకృపాణీయము కేవలానిష్టప్రాప్తినివేదనమునకుఁ బ్రవర్తించును.

౪౫. అంధగోలాంగూలన్యాయము.

ఒకగ్రుడ్డివాఁ డరణ్యమం దొంటరిగా నిస్సహాయుఁడై తిరుగుచుండఁగా నొకదుష్టుఁడు వానిని వంచింపఁ దలంచి వానియొద్దకుఁ బోయి "ఓయీ! నీవు పాపము చాలఁ గష్టపడుచున్నావు. నీ కెవ్వరు సహాయులు లేరు. నాతో రమ్ము, నీవుమీగ్రామమునకు సురక్షితముగాఁ బోవున ట్లొకయుపాయముఁ జెప్పెద"నని వానిని దీసికొనిపోయి యొక పెంకెయావుతోఁకను వానిచేతి కిచ్చి దీనిని గట్టిగాఁ బట్టుకొనుము; ఇది నిన్ను నీయింటికిఁ దీసికొనిపోవు నని చెప్పి యథేష్టముగాఁ జనెను. అంత

నా యంధుఁడు వానిమాటను నమ్మి యయ్యావుతోఁకఁ బట్టుకొని పోవుచుండఁగా నది దానియిష్టము వచ్చినట్లు ముండ్లు, డొంకలు, రాతులు మొదలగువానిలోని కీడ్చుకొనిపోయి వానిని మృతప్రాయునిఁ జేసెను. దుష్టులమాటల నమ్మినవారికి మహాదుఃఖము సంభవించును.

౪౬. న హి నిన్దా నిన్ద్యం నిన్దితుం ప్రవర్తతేఽపి తు విధేయం స్తోతుమ్—

నింద నింద్యమైనవస్తువును నిందించుటకుఁ బ్రవర్తింపదు. మఱే మనఁగా, విధేయమును స్తుతించుటకుఁ బ్రవర్తించును. ఎట్లనఁగా; శుభలక్షణలక్షితవిగ్రహవిశిష్టుఁ డగుసర్వేశ్వరునిధ్యానమును స్తుతించుటకుఁ దదితరవిగ్రహావచ్ఛిన్నేశ్వరధ్యాన మపకృష్ట మని నిందించుట-నిందయందుఁ బ్రయోజనము లేదు. విధేయప్రాశస్త్యమునుఁ దెలియఁ జేయుటయే ప్రధానము.

౪౭. కిం మార్ద్వీకవణిజో వహిత్రచిన్తయా.

అల్లమమ్ముకొను వర్తకున కోడలను గుఱించి యాలోచించు టెందులకు- క్షుద్రునికిఁ గొప్పవస్తువులతో నేమిపని?

౪౮. కుఠారచ్ఛేద్యతాం కుర్యా న్నఖచ్ఛేద్యం న పణ్డితః-

గొడ్డలితో ఛేదింపవలసినదానిని పండితుఁడైనవాఁడు గోళ్లతో ఛేదింపఁగూడదు. తనకంటె బలవంతుఁడైనశత్రువును సులభముగా జయింపఁగల నని తలంపఁగూడదు-"నోపేక్షణీయం దేవేన తస్మా దేతత్ప్రయోజనమ్। కుఠారచ్ఛేద్యతాం కుర్యా న్నఖచ్ఛేద్యం న పణ్డితః." అని యువమితిభావప్రపంచము.

౪౯. శతేపంచాశన్న్యాయము.

వ్యాపకసంఖ్యలో వ్యాప్యసంఖ్య యంతర్భూతమై యుండును. నూఱు వ్యాపకసంఖ్య- ఏఁబది వ్యాప్యసంఖ్య. సముద్రమందు నదీసమూహ మంతయు నిమిడియున్నది. సర్వవ్యాపకుఁడైనపరబ్రహ్మమందు జగత్తంతయు నంతర్భవించియున్నది

౫౦. న హి సుశిక్షితోఽపి నటవటుః స్వస్కన్ధ మధిరోఢుం పటుః.

ఎంత బాగుగా శిక్షితుఁడైన నటుఁడును దనభుజముపైఁ దానెక్కలేఁడు, ఎంతబుద్ధిమంతుఁడైనను దుర్ఘటమైనకార్యమును జేయ లేఁడు.

౯౧. న హి భిక్షుకా స్సన్తీతి స్థాల్యో నాధిశ్రీయన్తే, న చ మృగా స్సన్తీతి యవా నోప్యన్తే.

యాచకులు వత్తు రని వంట మానుకొందురా ? మృగములు చేను భక్షించివేయు నని వ్యవసాయము మానుకొందురా ? విఘ్నములు వచ్చు నని భయపడి మనము చేయవలసినపనులు మానఁగూడదు-

౯౨. వృశ్చికభియా పలాయమానః ఆశీవిషముఖే నిపతితః.

తేలువలన భయముచేఁ బాఱిపోవుచున్నవాఁడై సర్పముఖమందుఁ బడెను. ఈన్యాయము న్యాయవార్తికతాత్పర్యటీక ౯౩ పుటలో నిట్లున్నది. "తథా చ దుఃఖహేతో ర్హేయవర్గ స్యాభావా న్నతద్ధానాయానేన ఘటితవ్యమ్ నచాఘటమానో హ్యాయం హాతు మర్హతి సోఽయం వృశ్చికభియా పలాయమాన ఆశీవిషముఖే నిపతితః.

౯౩. కాంస్యభోజిన్యాయము.

కంచుపాత్రలో భుజించువాఁడు. ౧౨-౨-౩౪ జైమినిసూత్రము పైని శాబరభాష్యములో నీన్యాయ ముదాహరింపఁబడినది. "కాంస్యభోజివత్ । తద్యథా । శిష్యస్య కాంస్యపాత్రభోజిత్వనియమ ఉపాధ్యాయస్యానియమః యది తయో రేకస్మి న్పాత్రే భోజనమాపద్యతేఽనుఖ్యస్యాపి శిష్యస్య ధర్మో నియమ్యేత మాభూ ద్ధర్మలోప ఇతి".

౯౪. కుడ్యం వినా చిత్రకర్మ.

గోడలేని చిత్రకర్మ. ఇది శశవిషాణతుల్యము- న్యాయమంజరి ౧౦౩ పుటలోఁ జూడుఁడు-

శ్లో. "ప్రసఙ్గసాధనం నామ నా స్త్యేవ పరమార్థతః
తద్ధి కుడ్యం వినా తత్ర చిత్రకర్మేవ లక్ష్యతే".

౯౫. కరవిన్యస్తబిల్వన్యాయము.

చేతిలో నున్న మారేడుపండు- ఇది కరతలామలకము వంటిదే- ఇది సురేశ్వరాచార్యుల వార్తికమం దున్నది.

"అతోఽనుపేత మేవ త్వాం కరవిన్యస్తబిల్వవత్
బ్రహ్మవిజ్ఞాపయిష్యామి యద్ జ్ఞానే సర్వవి ద్భవేత్॥"

౧౬. ఉష్ట్రలగుడన్యాయము.

ఉష్ట్రము=లొట్టిపిట- లగుడ=దుడ్డుఁగఱ్ఱ- లొట్టిపిట యేకఱ్ఱను మోయుచున్నదో యాకఱ్ఱపెట్టి దానిని గొట్టుట- స్వమతమందుఁ బరులేదూషణములను జెప్పిరో యాదూషణములచేతనే పరులమతమును ఖండించుట- ఉష్ట్రలగుడన్యాయము.

౧౭. ఇషుకారన్యాయము.

ఇషుకారుఁడు=బాణములు చేయువాఁడు- వీఁడు తనపనియందే బద్ధదీక్షుఁడై యితర మేమియును గుర్తింపక యుండును.

శ్లో. “ఇషుకారో నరః కశ్చి దివా వాస్తకమానసః
సమీపే నాపి గచ్ఛన్తం రాజానం నావబుద్ధవాన్”

శాంతిపర్వము ౧౭౮ అ- బ్రహ్మసూత్రము ౩-౨-౧౦ “ముగ్ధేఽర్ధసమ్పత్తిః పరిశేషాత్” అనుదాని భాష్యమునందు శంకరాచార్యులవారిట్లు వ్యాఖ్యానము చేసియున్నారు. “ఇషుకారన్యాయేన ముగ్ధో భవిష్యతి య థేషుకారో జాగ్రదపీ ష్వాసక్తమన స్తయా నాన్య న్నివయా సీక్షతే”

౧౮. ఆమ్రాన్ పృష్టః కోవిదారా నాచష్టే-

మామిడిచెట్ల నడిగినఁ గోవిదార (సంపెంగ) వృక్షములను జెప్పుచున్నాఁడు. ఒకటి యడిగిన మఱి యొకటి చెప్పుట. “అల్ల మున్నదా? కోమటీ యని యడిగిన బెల్ల మున్నఁ దని చెప్పినట్లు.

భామతి ౧-౧-౨౨ సూత్రము. “ఆకాశ స్తల్లిఙ్గాత్” దీనివ్యాఖ్యానములో “యదన్య దాకాశపదం ప్రధానార్థం తథాపి యత్పృష్టం తదేవ ప్రతివక్తవ్యం న ఖ ల్వను న్మత్తః ఆమ్రాన్ పృష్టః కోవిదారా నాచష్టే”.

౧౯. ఆమ్రసేకపితృతర్పణన్యాయము.

మామిడిచెట్టునకు నీళ్లుపోయుట పితృదేవతలకుఁ దర్పణముఁ జేయుట- ఒకపనివలన రెండుఫలములు. మహాభాష్యము- పశ్పశాహ్నికము- “కథం పున రేకేన యత్నేనోభయం లభ్యం-లభ్య మి త్యాహ। కథం-

ద్విగతా అపి హేతవో భవన్తి- తద్యథా-ఆమ్రాశ్చ సిక్తాః పితరశ్చ ప్రీణితాః ఇతి"

౬౦. అహిభుక్కైవర్తన్యాయము.

అహిభుక్ = నల్లమందు తినువాఁడు. కైవర్త=జాలారి వాఁడు, అహిఫేనశబ్దమునకు నల్లమందని యర్థము. "అఫీమ్"కు మొకటిరూపము. అహిశబ్దమునకు మాదకద్రవ్యవిశేష మని యర్థమని కొందఱు నిఘంటుకర్తలు వ్రాసియున్నారు.

తొల్లి నల్లమందు తినువాఁ డొక డొక నావలోఁ గలికి నెక్కెను. అచ్చట ననేకజను లుండుటను జూచి తాను మార్పుఁజెందుదు నని తలంచి తనకాలి కొకత్రాడు కట్టుకొని యోడలో నిద్రించెను. అంత నొక జాలరి వానిని బరిహసించుట కాత్రాడు విప్పి తనకాలునకుఁ గట్టుకొనెను. ఇంతలో నావ యవతలియొడ్డునకుఁ జేరఁగా వాఁడు లేచి కాలిత్రాడు లేకుండుటను జూచి "నీవు నేనయిపోతివి- నేను నీ వయితిని" అని కలహింపసాగెను. ఈన్యాయ మొకపిచ్చిదెబ్బలాటను దెలియఁజేయును.

౬౧. న హి శ్యామాకబీజం కరికర్షసహస్రేణాపి కలమాఙ్కురాయ కల్పతే.

చామగింజ పాఁతి వేయి దోహదములు చేసినను వరిమొలక పుట్టదు. ఎన్నిప్రయత్నములు చేసినను నశక్యమైన పని చేయఁబడదు. భామతిలో "న హి జాతు వటాఙ్కురః కుటజబీజా జ్జాయతే" (మఱ్ఱిమొక్క యంకుడువిత్తువలనఁ బుట్టదు.)

౬౨. మండూకతోలనన్యాయము.

తోలనము=తూఁచుట. కప్పలను దెచ్చి తక్కెటఁ బెట్టి తూఁచఁబోయిన నొక్కొక్కటి పాఱిపోవును. ఐకమత్యము లేని మనుష్యులవ్యవహారమందీ (కప్పలతక్కెడ) న్యాయము ప్రవర్తించును.

౬3. చర్మతన్తో మహిషీం హన్తి.

ఇచ్చట: జర్మత-తుశబ్దమం దున్నసప్తమి నిమిత్తార్థమందు వచ్చినది. "చర్మణి ద్వీపినం హన్తి" అన్నట్లు చర్మరజ్జువును జేయుటకు నుగేదె

జంపుట- అల్పముకొఱకుఁ బెద్దవస్తువును నశింపఁజేయుట, యను నర్థ మం దీన్యాయము ప్రవర్తించును. రఘువంశము- ద్వితీయసర్గలో-దిలీపునితో సింహము చెప్పుమాట-"అల్పస్య హేతో ర్బహు హాతు మిచ్ఛ న్విచారమూఢః ప్రతిభాసి మే త్వమ్"

౬౮. అంధచటకన్యాయము.

అంధుని చేతిలో నాకస్మికముగాఁ బడినపిచ్చుక నంధుఁడు పట్టుకొనెనని లోకము తలంచును. దైవయోగముచే లభించిన స్వాభీష్టము తన యిష్టదేవతచే నియ్యఁబడిన దని వ్యవహరింతురు. ఈన్యాయము ఘుణాక్షరన్యాయమువంటిదే.

౬౯. ఏకం సన్ధిత్సతోఽ పరం ప్రచ్యవతే-

ఒకగిన్నెలో రంధ్రమున్న దని దానిని మూటించుటకు యత్నించుచుండఁగా మఱియొకచోట నొకముక్క పోయినది. ఇల్లే యొకయింటిని 'మరమ్మతు' చేయుచుండఁగా దానిలో మఱియొకచోట నొకదూలమో వాసమో విఱిగిపోవుట, యిత్యాదులయం దీన్యాయము ప్రవర్తించుచున్నది.

౭౦. కైముతికన్యాయము.

కిమ్ + ఉత- ఈరెంటను గలపఁగా కిముత-దానిభావము కైముత్యము లేక కైముతికము.

శ్లో. "కైముత్యే నార్థసంసిద్ధిః కావ్యార్థాపత్తి రిష్యతే
సజిత స్త్వన్ముఖేనే న్దుః కా వార్తా సరసీరుహామ్"

కైముత్యన్యాయముచే నెచట నర్థము సిద్ధించునో దానికిఁ గావ్యార్థాపత్త్యలంకార మని పేరు. ఆప్రసిద్ధుఁ డైనచంద్రుఁడే నీముఖసౌందర్యముచే జయింపఁబడినపుడు పద్మములసంగతి చెప్పెడి దేమి. అనఁగాఁ బద్మములు తిరస్కరింపఁబడిన వని వేఱే చెప్ప నేల ? తర్కశాస్త్రములో నొకయర్థాపత్తి కలదు. అది యనుమానాంతఃపాతి. అది యెట్లనఁగా; 'పీనో దేవదత్తః దివా న భుంక్తే' (దేవదత్తుఁ డనువాఁడు బలిసి

యున్నాఁడు. పగలు భుజింపఁడు) "పీనత్వా న్య థానుపపత్త్యా" రాత్రి భోజనమును మన మూహించుకొనవలెను. ఈయర్థాపత్తినుండి వేఱు చేయుటకుఁ గావ్యార్థాపత్తి యని పేరిడిరి.

౬౭. అకాలే కృత మకృతం స్యాత్.

యుక్తకాలమందుఁ జేయఁబడని పని చేయఁబడనిదియే, యని తలంపఁబడును. ఇది మాధవీయన్యాయమాలావిస్తర మందు(౧౦-౧-౧) ఉదాహరింపఁబడినది. "కిం చతుర్థాకరణా దూర్ధ్వం ఆవాహ్యతే క్రియా ప్రయాజేభ్యః పురా నాద్యః అకాలే కృత మకృతం స్యా దితి న్యాయే నావాహనస్య నిరర్థకత్వాత్.

౬౮. అగ్నిహోత్రన్యాయము.

ప్రాతస్సాయంకాలములయం దగ్నిహోత్రములో నాహుతుల నర్పించి హోమము చేయుట. జైమిని-పూ మీ. ౬.౨-౨౩-౨౪ సూ. లలో "యావజ్జీవ మగ్నిహోత్రం జుహోతి" అను విధి పూర్ణముగాఁ జర్చింపఁబడినది. గృహస్థుఁడు తాను జీవించి యున్నంతకాలము నగ్నిహోత్రమందు హోమము చేయ వలయు నని పూర్వపక్షి యర్థమును జెప్పెను బ్రాహ్మణుఁడు తాను గృహస్థాశ్రమమందుఁ బ్రవేశించినది మొదలుకొని యగ్నిహోత్రహోమమును జేయుచుండవలెను. ఒక దినమందైన విచ్ఛేదముగాఁ గూడదు. ఇది యావజ్జీవికధర్మము. ఈకర్మయే యజ్ఞమునకు నంగము కాదు. అది స్వతంత్రకర్మ.

౬౯. అఙ్గుళిదీపికయా ధ్వాన్తధ్వంసవిధి.

అంగుళిపరిమాణము గలదీపముచేఁ జీకటిని నశింపఁజేయుట. అనఁగాఁ జిన్నసాధనముచేఁ బెద్దకార్యమును సాధింపఁదలంచుట. ఆత్మతత్త్వవివేకమం దీన్యాయము చూపింపఁబడినది. "న చాస్మాక మివ తవాప్యత్ర మూక తైవ శరణం సర్వథా వచనవిరోధే హ్యుదాసీనస్య సా శోభతే। న చాత్ర విధా విరోధః క్వచిత్ । న చ త్వ ముదాసీనః ప్రయోజనే ప్రవృత్తత్వాత్ । తస్మా దల మఙ్గుళిదీపికయా ధ్వాన్తవిధ్వంసనవిధి మనుష్ఠాయ.